ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375 ★★★ Telephone · 1343

చందారేట్లు

	నెలవారీ	రోజువారీ
	రూ. న్యా.	రూ. న్యా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ డైరెక్టర్.
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
ఆటోస్, లైన్ బ్లాకులు
మళాలంలో చేయియ్యగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 23 | విజయవాడ, జులై 23, 1963 మంగళవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ రాజధానికి ప్రధాని నెహ్రూ ఆగమనం

బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి ప్రభృతుల ఘన స్వాగతం

శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు శంకుస్థాపన సమేతంగా రాష్ట్రంలో వారం రోజుల కార్యక్రమం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 22—

ఆంధ్రప్రదేశ్‌లో ఏడు రోజులపాటు పర్యటించే నిమిత్తం ప్రధాని నెహ్రూ నేటి ఉదయం 11-25 గంటలకు "రాజ హంస" విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఆయనకు విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది.

రాష్ట్రపతి రాధాకృష్ణన్ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీ నగేష్ ముఖ్య అతిథులు సాయంకాలం యాదగిరి హనుమన్ సేవ మంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి హైదరాబాద్ కుంటలోని మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి కమలాదేవి ప్రభృతులు ప్రధానికి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వచ్చారు

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ మాడపాటి హనుమంతరావు, కేంద్ర మంత్రివర్గసభ్యులు అధికారులు, అనేకులు ప్రముఖులను శ్రీ నెహ్రూకు పరిచయం చేశారు.

ఆ తర్వాత శ్రీ నెహ్రూ రాష్ట్రపతితో కలసి కొద్దిసేపు రాష్ట్రపతి నిలయానికి వెళ్ళారు. రాత్రి పొడవునా వేలాది ప్రజలంతా "నెహ్రూకి-జై" అంటూ నినాదాలు చేశారు. ప్రధాని ముకుళితహస్తాలతో వారికి అభివాదం చేశారు.

శ్రీ నెహ్రూ రాష్ట్రంలో వున్న వారం రోజులలో శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు, పోచంపాడు ప్రాజెక్టుకు సాలార్ జంగ్ మ్యూజియం కొత్త భవనాలకు శంకుస్థాపన చేస్తారు

నేడు ఆయన నగరంలో సెంట్రల్ యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజీ, ఉస్మానియా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజీ ప్రారంభోత్సవం చేస్తారు

ఢిల్లీనుంచి పయనం

న్యూఢిల్లీ జులై 22—ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ప్రత్యేక విమానంలో హైదరాబాద్ బయలుదేరివెళ్ళారు. ఆయన నేటి నుంచి ఏడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తారు.

150 లక్షల టన్నుల నౌకలు

తృతీయ ప్రణాళికాంతానికి సమకూరగలవని శ్రీ రాజ్‌బహదూర్ వివరణ

మద్రాసు జులై 22— తృతీయప్రణాళికాంతానికి ఇండియాలో 150 లక్షల టన్నుల ఐదువుగల నౌకలు వుండగలవని నౌకా వాణిజ్య శాఖమంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నేడిక్కడ చెప్పారు

తృతీయ ప్రణాళికలో మొత్తం 110 లక్షల టన్నుల ఐదువుగల నౌకలను నిర్మించాలన్న లక్ష్యం నెరవేరినదని మరొక రెండు లక్షల టన్నుల మేరకు నౌకలు నిర్మాణంలో వున్నాయని ఆయన అన్నారు.

నేటి ఉదయం హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చిన శ్రీ రాజ్‌బహదూర్ రాష్ట్రమంత్రి శ్రీ వి. రామయ్యతో రాష్ట్రంలోని తన్న రేవుల అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని గురించి చర్చించారు

అఖిలభారత భాషా సమ్మేళనం

హిందీ ప్రచారసభ రజతోత్సవం సందర్భంలో

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 22—

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ రజతోత్సవాల సందర్భంలో నేటి ఉదయం యిక్కడ రవీంద్ర భారతిలో అఖిల భారత భాషా సమ్మేళనం జరిగింది.

ప్రఖ్యాత హిందీ కవి శ్రీ రామధారి సింహ అధ్యక్షత వహించారు

సంస్కృతం, తెలుగు, ఉర్దూ, తమిళం, మరాఠీ మలయాళం కన్నడం, గుజరాతీ, పంజాబీ, బెంగాలీ భాషలలో ఆయా భాషా ప్రతినిధులు ప్రసంగించారు

సంస్కృత భాషను గురించి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి తెలుగుమరుగురించి శ్రీ దివాకర్ల వెంకటావధాని, ఉర్దూను గురించి శ్రీ మహమ్మద్ హుస్సేన్‌ఖాన్ ఉపన్యసించారు.

శ్రీ దివాకర్ల వెంకటావధాని తమ ప్రసంగంలో తెలుగు భాషా చరిత్రను, వికాసాన్ని వివరిస్తూ సంస్కృతానికి తెలుగు భాషకుగల బాంధవ్యాన్ని సోదాహరణంగా చెప్పారు

వివిధ భాషల తరవున మొత్తం పదిమంది వ్యక్తులు ఈ సమ్మేళనలో పాల్గొన్నారు

బ్రహ్మపుత్ర నీటిమట్టం పెరుగుదల

దిబ్రూగర్ జులై 22—బ్రహ్మపుత్రా నది నీటిమట్టం ఆందోళన కలిగించే విధంగా పెరుగుతున్నదని, సన్న ఉదయం నీటిమట్టం ప్రమాద స్థాయికి 18 అంగుళాలు పైగా వున్నదని తెలుస్తున్నది

నార్తరన్ రైల్వేలో 1962-63 వ సంవత్సరంలో అంతకు క్రితం ఏడాదిలోకంటె నూటికి 4.23 వంతులవరకు ప్రయాణీకుల రాకపోకలు పెరిగినవని న్యూఢిల్లీ వార్త.

ప్రతి క్షణమూ అమూల్యమైనది పట్టుదలతో పనిచేయండి

కెనడాలో అమెరికా కొత్త పెట్టుబడులు

విదేశీ పెట్టుబడుల బిల్లు సవరణకు వాషింగ్టన్ సమ్మతి

వాషింగ్టన్ జులై 22—కెనెడాలో కొత్త పెట్టుబడుల పెట్టడంకోసం వీలుగా విదేశీ పెట్టుబడుల పన్నులను సవరించడానికి అమెరికా ప్రభుత్వం ఈ గురువారం తీర్మానం చేసింది. కెనెడా రాయబారి రాల్ఫ్ రిచ్. ఆర్థిక మంత్రి డగ్లస్ డిల్లన్‌తో మంగళవారం గత వారంలోజరిగిన చర్చల పరిశీలనగా ఈ ప్రకటన వెలువరించి

విదేశీ పెట్టుబడులపై పన్నులను విధించడాన్ని రద్దుచేసి వారికి తమ పెట్టుబడులను తరలించడానికి అవకాశం కల్పించాలని ఈ ప్రకటన పేర్కొంది

తొందరపడవలదని యు. పి. ముఖ్యమంత్రికి అధిష్ఠానవర్గం సలహా

న్యూఢిల్లీ జులై 22—

ఉత్తరప్రదేశ్ అటవీశాఖామంత్రి శ్రీ అల్లూరాయ్ శాస్త్రి రాజీనామా చేయాలని పట్టుబట్టకూడదని ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ గారలు నిన్న ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తాకు సలహా యిచ్చినట్టు తెలుస్తున్నది.

శ్రీ గుప్తా నేటి ఉదయం తిరిగి ప్రధాని నెహ్రూను, కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కె. షాలను వేరువేరుగా కలుసుకొన్నారు. ఆ తర్వాత శ్రీ దేశాయ్, శ్రీ షాలతో కలసి ఆయన చర్చలు జరిపారు

అధిష్ఠానవర్గం పక్షాన హాజీ బీ మహమ్మద్ ఇబ్రహీం, కేంద్ర నాయకుల సలహాను పాటించవలసిందిగా శ్రీ గుప్తాను కోరినట్టు తెలుస్తున్నది.

శ్రీ గుప్తాతోపాటు ఇక్కడకు వచ్చిన ఉత్తర ప్రదేశ్ మంత్రులు శ్రీ యుక్తులు హరిగోవింద సింగ్, ముఖ్తార్ హుస్సేన్ బనారసీ దాస్‌లు నేటి ఉదయమే లక్నో తిరిగి వెళ్ళిపోయారు. శ్రీ గుప్తా మాత్రం ఇక్కడే వున్నారు

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీ విశ్వనాథ్ దాస్ కూడా నిన్న ప్రధాని నెహ్రూను కలుసుకొన్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌తో ఆయన చర్చలు జరిపారు.

ఆ తరువాత శ్రీ దాస్ విలేకరులతో మాట్లాడుతూ తనకు రాష్ట్రాంగణక్కిత్యా కొన్ని బాధ్యతలున్నవని, వాటిని నిర్వర్తించవలసి వున్నదని, అయితే ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్నది మానవ సంబంధమైన సమస్యయినందువల్ల సామరస్యంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామని చెప్పారు

శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ మాట్లాడుతూ తనను విలువిదే తప్ప అధిష్ఠాన వర్గం పక్షాలను ఎవరినీ కలుసుకొన దలచలేదని ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా తనతో చర్చలు జరపడానికి తాను ఎల్లప్పుడూ సుముఖుడనేనని తెలియజేశారు.

ముఖ్య మంత్రి మార్పుపై గవర్నర్ ఒక మంత్రిని పదవి నుంచి తొలగించి వేస్తారా లేదా అన్న విషయం సందేహాస్పదమని ఆయన చెప్పారు.

ఇలా వుండగా ఆగస్టు 18 వ తేదీన ఏర్పాటు చేసిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సమావేశాన్ని రద్దు చేయాలని శ్రీ గుప్తా అనుచరులు కొందరు శ్రీ జైన్‌ను కోరినట్టు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో శ్రీ బనారసీ దాస్‌పై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ప్రతిపాదించ వచ్చునని అంతేకాకుండా గుప్తా అనుచరులు త్వరలో నెలకొల్పగలమని ఆయన అన్నారు.

ఈ పథకంవల్ల మరి 12 వేల మందికి ఉద్యోగాలు లభించగలవని ఆయన వివరించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని ప్రతికూల తీర్పులు వెలువడడం గర్హనీయమని ఆయన అన్నారు. ప్రయివేట్, ప్రభుత్వ రంగాల మధ్యవున్న వైరుధ్యాల ఫలితంగానే ఈ విమర్శలు వస్తున్నవని శ్రీ హర్జీందర్ సింగ్ చెప్పారు.

ఇట్టి విమర్శలు జాతి శ్రేయస్సుకు ప్రమాదకారి కాబట్టి వాటిని అనుమతించరాదని ఆయన ఉద్ఘాటించారు.

ఆవ్రో-నుబుర్జో విమానం ప్రదర్శన సందర్భంలో తాను కంబోడియా వెళ్ళినప్పుడు ప్రముఖ భారత వార్త పత్రిక సంపాదకీయాన్ని ఆదరంగా తిలకించి ఈ విమానాలు దిగుమతి చేసుకొన తగ్గవేనా అని ప్రిన్స్‌వరోడమ్ సిహనౌక్ తనను ప్రశ్నించారని ఆయన వెల్లడించారు. ఆ పత్రిక తన సంపాదకీయంలో ఆవ్రో విమానాన్ని గురించి అసత్యంగా వ్రాసిందని ఎయిర్ వైస్ మార్షల్ చెప్పారు.

ఇట్టి ధోరణులు బాధ్యతరహితమైనవని, విద్రోహకరమైనవని ఆయన విమర్శించారు.

ఆవ్రో విమానాల పథకం జయప్రదం కావడంవల్ల దేశంలో సాంకేతిక పరిజ్ఞానం కొరవడలేదని ఋజువైనదని ఆయన చెప్పారు.

ఆవ్రో రవాణా విమానాల ఉత్పత్తి పెంపుదలకు బృహత్తర పథకం

అలహాబాద్, జులై 22—

కాన్పూర్‌లో ఆవ్రో రవాణా విమానాల ఉత్పత్తిని పెంచడానికి "బృహత్తర" పథకం ఒకటి కలదని ఎయిర్ వైస్ మార్షల్ హర్జిందర్ సింగ్ నేడిక్కడ చెప్పారు.

మనార్‌వద్ద వైమానికుల విన్యాసాల సందర్భంలో ప్రసంగిస్తూ కాన్పూర్‌లో ప్రస్తుతం వైస్ ఫ్యాక్టరీకి ఎదురుగా గ్రాండ్ ట్రంక్ రోడ్డుకు అవతలివైపున పెద్ద ఫ్యాక్టరీలను త్వరలో నెలకొల్పగలమని ఆయన అన్నారు.

ఈ పథకంవల్ల మరి 12 వేల మందికి ఉద్యోగాలు లభించగలవని ఆయన వివరించారు.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని ప్రతికూల తీర్పులు వెలువడడం గర్హనీయమని ఆయన అన్నారు. ప్రయివేట్, ప్రభుత్వ రంగాల మధ్యవున్న వైరుధ్యాల ఫలితంగానే ఈ విమర్శలు వస్తున్నవని శ్రీ హర్జిందర్ సింగ్ చెప్పారు.

ఇట్టి విమర్శలు జాతి శ్రేయస్సుకు ప్రమాదకారి కాబట్టి వాటిని అనుమతించరాదని ఆయన ఉద్ఘాటించారు.

ఆవ్రో-నుబుర్జో విమానం ప్రదర్శన సందర్భంలో తాను కంబోడియా వెళ్ళినప్పుడు ప్రముఖ భారత వార్త పత్రిక సంపాదకీయాన్ని ఆదరంగా తిలకించి ఈ విమానాలు దిగుమతి చేసుకొన తగ్గవేనా అని ప్రిన్స్‌వరోడమ్ సిహనౌక్ తనను ప్రశ్నించారని ఆయన వెల్లడించారు. ఆ పత్రిక తన సంపాదకీయంలో ఆవ్రో విమానాన్ని గురించి అసత్యంగా వ్రాసిందని ఎయిర్ వైస్ మార్షల్ చెప్పారు.

ఇట్టి ధోరణులు బాధ్యతరహితమైనవని, విద్రోహకరమైనవని ఆయన విమర్శించారు.

ఆవ్రో విమానాల పథకం జయప్రదం కావడంవల్ల దేశంలో సాంకేతిక పరిజ్ఞానం కొరవడలేదని ఋజువైనదని ఆయన చెప్పారు.



రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఈ నెల 20 వ తేదీన హైదరాబాద్ వచ్చినప్పుడు రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేష్ బేగంపేట విమానాశ్రయంలో స్వాగతమిచ్చినప్పటి చిత్రం

కాంగ్రెస్ అధ్యక్ష పదవి

దక్షిణాది వ్యక్తినే నియమించాలని హోంమంత్రి అభిప్రాయం

హైదరాబాద్, జులై 22—కాంగ్రెస్ అధ్యక్షుడుగా దక్షిణాదికి చెందిన వ్యక్తే వుండాలన్న అభిప్రాయాన్ని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నిన్న ఇక్కడ వ్యక్తం చేశారు

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్ర శాఖ రజతోత్సవాలలో శ్రీ శాస్త్రి అధ్యక్షోపన్యాస మిస్తూ, దక్షిణాదివారు కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నట్టయితే వారు హిందీని నేర్చుకొనడానికి అవకాశం కలుగుతుందని అన్నారు

ప్రస్తుతపు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సంజీవయ్య హిందీలో మాట్లాడడం పారంభించారని, ఇటివలకు కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేసిన శ్రీ సంజీవరెడ్డి ఇంగ్లీషు సహాయంతో హిందీని నేర్చుకొన్నారని ఆయన వెల్లడించారు

ఢిల్లీనుంచి జులై 21 వ తేదీన తిరువేంద్రం తిరిగివచ్చిన కేరళ పరిశ్రమలమంత్రి శ్రీ కె. ఎ. దామోదరమీనన్ విమానాశ్రయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, రాష్ట్ర వ్యవహారాలపై ప్రధాని నెహ్రూతో తాము జరిపిన చర్చల గురించి ఏమీ చెప్పజాలనన్నారు

పిలిప్పీన్స్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్ పీలేజ్

విదేశాంగ మంత్రిపదవికి రాజీనామా

మనీలా, జులై 22—ఫిలిప్పీన్స్ వైస్ ప్రెసిడెంట్ ఇమ్మానుయేల్ పీలేజ్ నిన్న ఇక్కడ ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ తాను విదేశాంగ మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు.

ప్రెసిడెంట్ మకాపాగల్ తనపట్ల విశ్వాసాన్ని కోల్పోవడమే ఈ రాజీనామాకు కారణమని కూడా ఆయన వివరించారు.

మాస్కోలో భారత జాతీయ ప్రదర్శన

ఆదివారం నాడు 25 వేలమంది సందర్శించినట్టు వార్త

మాస్కో, జులై 22 — భారత జాతీయ ప్రదర్శన ప్రారంభోత్సవ సందర్భంలో ఇక్కడకు వచ్చిన ఇండియా విదేశ వాణిజ్య మంత్రి శ్రీ మనుభాయి షా నిన్న ఇక్కడ సోవియెట్, విదేశ పత్రికా ప్రతినిధులను కలుసుకొన్నారు.

ఈ ప్రదర్శనను నిన్న 25 వేల మంది సందర్శించారని మంత్రి వెల్లడించారు. ఇది ఇండియాపట్ల మాస్కో పౌరులకు గల సద్భావానికి నిదర్శనమని ఆయన అన్నారు.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశం

సంస్థ ఎన్నికలనుగురించి చర్చించడానికి జులై 27 వ తేదీన హైద్రాబాద్‌లో ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 22—

సంస్థ ఎన్నికలకు సంబంధించిన అంశాలను గురించి చర్చించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జులై 27 వ తేదీన ఇక్కడ గాంధీ భవన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షుల, కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది.

శ్రీ కె. లక్ష్మీనరసయ్య నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నిన్న రాజభవన్‌లో కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకొని ఒక మెమొరాండం సమర్పించారు

హైదరాబాద్ జిల్లాకు చెందిన 10,200 మంది ప్రాథమిక, ఆక్టివ్ సభ్యుల జాబితాను పి. సి. సి. పరిశీలక సంఘానికి త్రోసి పుచ్చడం విషయమై ఈ ప్రతినిధివర్గం కేంద్ర మంత్రికి తెలియజేశారు.

ఈ ప్రతినిధివర్గంవారు చెప్పిన విషయాలను శ్రీ శాస్త్రి పూర్తిగా విన్నారని, ఈ విషయాన్ని గురించి పరిశీలించగలనని వాగ్దానం చేశారని తెలుస్తున్నది.

కాంగ్రెసు సిద్ధాంతాల ప్రచారం

యువజన కాంగ్రెస్ అష్టమ వార్షికోత్సవం సందర్భంలో ఆగస్టు 9 వ తేదీన జైపూర్ దురాక్రమణను గురించి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గురించి ప్రచారం చేయాలని ప్రదేశ్ యువజన కాంగ్రెస్ నిశ్చయించింది.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం:

పాక్షిక ఒప్పందంపై ముసాయిదా తయారీ

ఇక సంతకాలు జరగడమే తరువాయి అని వాషింగ్టన్‌లో అధికారవర్గాల వెల్లడి

వాషింగ్టన్, జులై 22—

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా, బ్రిటన్, రష్యా ప్రతినిధులు ఒక ముసాయిదా ఒప్పందాన్ని రూపొందించినట్టు మాస్కోనుంచి వచ్చిన వార్తలను ఇక్కడ అధికారవర్గాలవారు ధ్రువీకరించారు.

ఈ ముసాయిదా ఒప్పందంపై మాస్కోలో కొద్ది రోజులలో సంతకాలు జరగగలవని తాము ఆశిస్తున్నామని అవర్గాలవారు తెలియజేశారు.

దీనిపై సంతకాలు జరిగిన వెంటనే మూడు అగ్రరాజ్యాల ప్రభుత్వాలకు ఇది సమర్పించబడగలదని వారు చెప్పారు.

అమెరికా విషయంలో ఈ ఒప్పందాన్ని సెనేట్ ధ్రువీకరించవలసి వున్నది.

ఈ ఒప్పందంపై సంతకాలు చేయడం ద్వారా సోవియెట్ ఉద్దేశాలను గురించి అమెరికా అంతరాలు ఋజువు కాగలవని వాషింగ్టన్ పోస్టు దౌత్య విలేకరి వ్రాస్తున్నారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం ముసాయిదా పూర్తి అయిన తర్వాత యూనిట్ రక్షణ సమస్యలను గురించి మాస్కోలో చర్చలు కొనసాగగలవని ఆ విలేకరి పేర్కొన్నారు.

"నాటో" "వార్సా" కూటాల మధ్య విద్యార్థసంధి జరగాలన్న సోవియెట్ ప్రతిపాదన ఫలితంగా ఈ ఒప్పందం విషయంలో కొంత జాప్యం జరిగే అవకాశాలు కలవని ఆయన అన్నారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం పాక్షికఒప్పందంపై సంతకాలు చేయడానికి రష్యా సంసిద్ధంగా వున్నదని ప్రకటించినప్పుడు క్రుశ్చెవ్ పై ప్రతిపాదన చేశారు.

మాస్కోలో అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై సంభాషణలు పురోగతి సాధించినప్పటికీ, దీనికి విద్యుద్దహన-ధిని ముడిపెట్టాలని క్రెమ్లిన్ వాంఛిస్తున్నదీ లేదీ స్పష్టంగా తెలియడం లేదు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై తప్ప ఏ ఇతర అంశాలపైన సంప్రతింపులు జరపడానికి అమెరికా ప్రతినిధి హారిమన్ కు అధికారమివ్వబడలేదని పరిశీలకులు చెబుతున్నారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందానికి విద్యుద్దహనంతో ముడిపెట్టాలని క్రుశ్చెవ్ వాంఛిస్తున్నప్పటికీ, ఈ ఒప్పందం కుదరగలదన్న ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చి వుండేవారుకారని యిక్కడ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ముసాయిదాతో శ్రీ హారిమన్ త్వరలో వాషింగ్టన్ తిరిగి రాగలనని సెనెడీ ప్రభుత్వ వర్గాలవారు ఆశిస్తున్నారు.

ఈ ముసాయిదాను సెనెడీ ప్రభుత్వం అమెరికా సెనేట్‌కు సమర్పించి, తొలిగా ప్రాధాన్యమిచ్చిన రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతను సడలించడానికి తీసుకొనవలసిన చర్యలను గురించి తన మిత్ర రాష్ట్రాలతో సంప్రతింపులు జరుపుతుంది.

మాస్కో వర్గాల విశ్వాసం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై అమెరికా, బ్రిటన్, రష్యాల ప్రతినిధులు సెంటవ వారం చర్చలను నేడు ప్రారంభిస్తున్నారు.

ఈ విషయంలో ఒకటి, రెండు రోజులలో పాక్షిక ఒప్పందం కుదరగలదని మాస్కోలోని ఎక్కువ మంది పరిశీలకులు గట్టిగా అభిప్రాయపడుతున్నారు.

ఈ పాక్షిక ఒప్పందానికి షరతులుగా "నాటో", "వార్సా" రాష్ట్రాల మధ్య విద్యుద్దహన సంధి జరగాలని క్రుశ్చెవ్ పట్టుబట్టే సూచనలు కనబడడం లేదు.

1969 జులై 23 మంగళవారం
శోభకృత్‌నామ సంవత్సర
శ్రావణ శుద్ధ తదియ
తదియ: రా॥ 12 05
పంచమి: రా॥ 1-00
వర్జ్యం: మ॥ 12 42 నుంచి 2.20వరకు

1969 జులై 24 బుధవారం
శోభకృత్‌నామ సంవత్సర
శ్రావణ శుద్ధ చవితి
చవితి: రా॥ 12-36
షష్ఠి: రా॥ 2-14
వర్జ్యం: ఉ॥ 9-25 నుంచి 11-08 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మానవాళికి ప్రథమ శత్రువు

వందసార్లు చర్చించినా, మరి వందసార్లు చర్చించినా, రష్యా, చైనాల సిద్ధాంత విభేదాలు, వాటి వస్తుతి పైభాగంలో పెద్ద మార్పువస్తే తప్ప, సమస్యకు పరిష్కారం కాబోవు. ఉభయ దేశాలు అనుసరిస్తున్నది కమ్యూనిజమే కానచ్చు; ఉభయ పక్షాలు ఆరాధిస్తున్నది మార్క్స్-లెనిన్ ద్వయాన్నే కావచ్చు. అయినా, ఏది కమ్యూనిజం? ఏది మార్క్స్, లెనిన్‌లు నిర్దేశించిన మార్గం? ఈ విషయమై ఒకరి అభిప్రాయంతో మరొకరానికి సంబంధం దాదాపు పూజ్యం

మార్క్సువాది క్రుశ్చెవ్ ఒక పురోగతి దృక్పథేత్త కాకపోవచ్చు. లెనిన్ వలే మహామేధావి కాకపోవచ్చు. అయినా, ఇది మార్క్స్ లెనిన్‌ల కాలంకాదని ఆయన గుర్తిస్తున్నాడు. ఈ దృక్పథం ఇవ్వలను గౌరవిస్తూనే భావి సాధనకు కాలానుగుణమైన కొత్త పద్ధతులను అవలంబించాలని ఆయన సూచిస్తున్నాడు. మార్క్స్ కాలంనాటికి ప్రపంచం ఇంకా "అణిరి యుగం"లోనే వున్నది; లెనిన్ కాలంనాటికి ఇంకా "విద్యుచ్ఛక్తి యుగం"లోనే వున్నది. ఇప్పుడిది "అణుశక్తి" యుగం. దీనికి తగినట్టు పాత పద్ధతులను మార్చు కొనకపోవడం మౌఢ్యం కాదా?

ఇది అణుశక్తి యుగమని మావో గుర్తించ లేకపోతున్నాడో, లేక అతనిలో మానవత్వం మందుకైనా లేదో తెలియదు. ఏమైనా, ప్రపంచ యుద్ధంవల్ల మానవాళి దాదాపు నశనమైపోయినా, మిగిలే కొద్దిమంది తోనే ఆదర్శ ప్రాయమైన సోషలిస్టు సమాజాన్ని స్థాపించవచ్చునని అతడు వాదిస్తున్నాడు.

క్రుశ్చెవ్ గతవారం లో మాస్కోలో ప్రసంగిస్తూ చెప్పినట్టు, అణ్వస్త్రాలతో యుద్ధమే జరిగితే, ప్రాణాలతో మిగిలిన వారు చనిపోయినవారిని చూచి అసూయపడవలసి వస్తుంది

రాతిమోర పరిస్థితు లేర్పడ
అణుయుద్ధం తర్వాత
రు కురూపాలతో
; కుష్ఠుకంతె వేయి
సెన రుగ్మతలతో
రోజురోజుకు
రక్త ప్రవా
పోగల
కారు.
గా

హెచ్చరించినా, ఆయనకు మావో భీరుత్వాన్ని ఆపాదించడం, కమ్యూనిజానికే ఆయన ద్రోహం తలపెట్టినట్టుగా ఆరోపించడం అజ్ఞానంవల్లగాక, అమాయకత్వం వల్లనే కావచ్చు. అతనికి జీవనమింది ప్రపంచ న్యాయకత్వ; అది బూది రోగుల ప్రపంచమైనా సరే! మరొక పరిస్థితిలో పిచ్చి ఆసుపత్రిలో పెట్టవలసినవాడు మావో. కాని ఈనాడు అతడు 70 కోట్ల ప్రజలలో తన పలుకే శాసనంగా చెల్లుతున్న నియంత. ఈనాటి ప్రపంచం దౌర్భాగ్యాలన్నిటిలో అతి ఘోరమైన దిదే!

ప్రపంచాధిపత్య సాధనకు తొలి మెట్టుగా క్రుశ్చెవ్‌ను సోవియెట్ నాయకత్వంనుంచి తొలగించడం ముఖ్యావసరమని మావో భావిస్తున్నాడు. అందుకే ఆ ఘనతపై ఆరోపణలు చేయడం, అభాండాలను వేయడం, అబద్ధాలను ప్రచారం చేయడం! ముస్తుందు ఈ విష ప్రచారం మరింత తీవ్రంగా కొనసాగవచ్చు. ప్రజా శత్రువులలో కెనెడీ, నెహ్రూల తర్వాత క్రుశ్చెవ్‌కు ప్రస్తుతం మూడవ స్థానమిస్తున్న మావో త్వరలోనే సోవియెట్ ప్రధానిని ప్రథమ స్థానానికే ప్రమోట్ చేయవచ్చు. ఏమైనా, మొత్తం మానవాళికే ఈనాడు ప్రథమ శత్రువొకరుంటే, అతడు నిశ్చయంగా మావో.

ప్రధాని నెహ్రూ నాయకత్వం

సంత్‌ఫతేసింగ్ సమర్థన

న్యూఢిల్లీ, జూలై 22—అఖిలభారత నాయకుడు సంత్‌ఫతేసింగ్ ప్రధాని నెహ్రూను గట్టిగా సమర్థిస్తూ, ఈ సమయంలో ఆయనను బలపరచాలని కోరడం. "ప్రవాహం మధ్యలో గుర్రాలను మార్చాలని" కోరడం వలదేనని అన్నారు.

ఢిల్లీ పౌరులు వున్న శవ గౌరవార్థం సమ్మెట చేసిన సభలో సంత్‌ఫతేసింగ్ మాట్లాడారు.

శ్రీ నెహ్రూ దేశానికి సమర్థవంతమైన నాయకత్వం వహిస్తున్నారని, ఆయన పదవి విడిచి వెళ్ళిపోవాలని కోరేవారు, దేశ నాయకులుగా ఇక ఎవరిని గుర్తించాలనుకొంటున్నారో, తాను తెలుసుకోదగుతున్నవారు ఇ తకంటె సమర్థవంతులైన వ్యక్తిని చూపించో తాను ఆ మాటను అంగీకరించగలనని ఫతేసింగ్ అన్నారు.

ఒకే విధానం దేశానికి అన్ని విధాలా తగినదని, మనం ఏ కూటంలో నున్న చేరడం తెలివైనదని కాదని ఆయన చెప్పారు.

ఈ సమ్మెనం ఒక హోటలు లోపల జరగగా, బయట మాస్టర్ తారాసింగ్ అనుచరులు ప్రదర్శనలు జరిపి; సంత్‌ఫతేసింగ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఢిల్లీ పోలీసులు ఈ ప్రదర్శకులను లోపలికి రానీకుండా నిరోధించారు.

సంత్‌ఫతేసింగ్ పంజాబీ సుబా ఏర్పాటు ప్రతిపాదనను పునరుద్ఘాటిస్తూ, ఈ ప్రతిపాదన ఇతరరాష్ట్రాలలో అమలుజరిపినట్టుగానే భాషా సూత్రం పాతిపదికపై ఏర్పడినదని అన్నారు.

సూబా సోదరుల పరామర్శంతో తమ కోరిక పరిష్కారం కాగలదని తాను గట్టిగా విశ్వసిస్తున్నానని అతడు చెప్పాడు.

పంజాబీ సుబా ఏర్పాటుకు హిందూ-సిక్కుల పక్షాత అవసరమని, హిందువులు, సిక్కులు, వారి సాంప్రదాయాలు ఒకటేనని, అవిభాజ్యమైనవని ఆయన అన్నారు.

విద్యాసౌకర్యాల విస్తరణకై తన 60 లక్షల బడ్జెట్‌లో 20 లక్షల రూపాయల ఖర్చు పెట్టాలని శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ నిర్ణయించిందని ఆయన తెలిపారు.

సోవియెట్-అమెరికా అథెలిటిక్ పోటీలు

క్రుశ్చెవ్, హారిమన్‌ల సందర్శన

మాస్కో, జూలై 22— ప్రధాని క్రుశ్చెవ్ అమెరికా విదేశాంగ శాఖ ఉపకార్యదర్శి అవెరల్ హారిమన్‌లు నిన్న లెనిన్ స్టేడియంలో సోవియెట్ - అమెరికా అథెలిటిక్ పోటీలను తిలకించారు.

రష్యాలో అమెరికా రాయబారి కోట్లిన్ కూడా అధికారుల కోసం ఏర్పాటు చేసిన లోపలి వున్నారు.

స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా ప్రధాని క్రుశ్చెవ్ మాస్కోలో విహారం చేశారు.

జులై 19 వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన కేంద్ర పౌరరక్షణ మండలి సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తున్న దృశ్యం

వివిధ మతాలు, తత్త్వశాస్త్రాలు

-తెలుగు విజ్ఞాన సర్వస్వం కొత్త సంపుటి

"తెలుగు విజ్ఞాన సర్వస్వం సప్తమ సంపుటం—ఇది దర్శనాలకు, మతాలకు సంబంధించినది—ఆవిష్కరణోత్సవం నేడు (జులై 23వ తేదీన) జరుగుతున్నది ఈ మహోత్సవాలలో ప్రధాని నెహ్రూ, డాక్టర్ గోపాలరెడ్డి ప్రభృతులు పాల్గొనబోతున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈ ప్రత్యేక వ్యాసాన్ని నేడు ప్రచురిస్తున్నాము.

—ఎడిటర్, ఆంధ్రజ్యోతి

తెలుగు భాషా సమితి వారి తెలుగు భాషా కార్యాలయంలో డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తిగారి నేతృత్వంలో దర్శనాలకు మతాలకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వ సంపుటం తయారగుచున్న రోజులలో దర్శన శాస్త్ర విద్యార్థిగా ఆ సంపుటం పంపకాల కార్యక్రమాన్ని శ్రద్ధగా గమనించు అదృష్టం నాకు కలిగినది. ఆ సంపుటం హైదరాబాదులో నేడు జులై 23 వ తేదీన) ఆవిష్కరింపబడుతున్నదన్న వార్త విని చాలా సంతోషమైనది.

తెలుగు భాషా సమితి వారిచే ప్రచురింపబడుతున్న విజ్ఞాన సర్వస్వంలోని "మతములు-దర్శనములు" అను ఈ సంపుటం ఏతదనది. ఇందు ప్రాక్పశ్చిమ దేశములందు వర్ధిల్లిన అన్ని దర్శనాలు తర్కింపబడినవి. మతాలు-దర్శనాలు ప్రాముఖ్యమున కట్టి వాటిపై న్యాయగల నిపుణుల సంఖ్య ఉపలబ్ధిని బట్టి కొన్ని విస్తారంగాను కొన్ని సంక్షేపముగా తర్కింపబడినవి.

ప్రముఖ రచయితలు

ఈ గ్రంథంలోని ఆ యా విషయాలను వ్రాయుటకు వ్యాపకత్వమును ఆహ్వానించవలసి అయా విషయములందు మతములందును అభిరుచి, అభిమానము కలవారినే గాని, లేక ప్రత్యక్షముగ వారి అనుయాయులనుగాని నిర్ణయించుట జరిగెను, ఉదాహరణకు: 1. ఆస్తిక్యవాదముపై అందు పరమ ప్రామాణికత్వగల ఆచార్య జీన్‌వాల్ (సోర్బాన్ విశ్వవిద్యాలయము) 2. బౌద్ధమతముపై ఆచార్య శ్రీరాహుల్ సాంకృత్యాయన్ (ఇప్పుడు కీర్తిశేషులు) భిక్షు అనంద కౌశల్యాయన్‌గార్లు, 3. జైన దర్శనముపై శ్రీ కాన్ యున్ షాన్ (విశ్వ భారతి) 4. క్రైస్తవ మతముపై ఫాథెరు ఐ టి. రాంసె (ఆక్సఫర్డు) 5. రష్యన్ దర్శనంపై శ్రీ ఏటుకూరి బలరామమూర్తి, 6. గాంధేయమతముపై శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, 7. భగవద్గీతపై డా॥ వి వి రమస్వామి అయ్యరు, 8. అద్వైతవేదాంతపై జి ఆర్. జి మూర్ వ్యాసములు రచించిరి. ఇదే విధముగ జైన, బౌద్ధ, క్రైస్తవ, ఇస్లాం, హిందూమతములపై అయా మత సిద్ధాంతములందు మహా విద్వాంసులనబడగినవారే, లేక వారి అనుయాయులే వ్రాసిరి.

సాధ్యమైనంతలో అయా విషయములందు ప్రామాణ్యం కల్గిన రచయితలచే మాత్రమే వ్యాసాలు వ్రాయించుటకు ప్రయత్నం చేసి అట్టి వారి వ్యాసాలు లభించని పక్షమున వారి అభిమాన శాస్త్రానుగా ఆధ్యయనం చేసిన వారిచే వ్రాయించుట జరిగినది. సంపుటి మందలి ప్రముఖ విశ్వవిద్యాలయములందు దర్శనములలో మతములలో ఆచార్యపీఠాలు అధిష్ఠించిన వారిచేతనే వ్యాసాలు వ్రాయబడిన. ఐరోపా, అమెరికా, చైనా, భారత దేశముల నుంచి విశ్వవిఖ్యాతి గాంచిన విద్వాంసులు, ఆక్సఫర్డు, కేంబ్రిడ్జి, గ్లాస్కో, చికాగో, సార్బోన్, మ్యూనిక్, కలంబియా మొదలగు విశ్వ విద్యాలయములందున్న దర్శన శాస్త్రాధ్యక్షులు, మహోపాధ్యాయులు ఇందలి ప్రముఖ వ్యాపకర్తలు.

భారత దేశమునందు విఖ్యాతి గాంచిన ఆచార్య వర్యులగు శ్రీ పి కుంజన్ రాజా (ఢిల్లీ విశ్వవిద్యాలయం) శ్రీ టి. యం. పి మహాదేవన్ (మద్రాసు విశ్వవిద్యాలయం) శ్రీ కున్‌హాన్ రాజా (పూర్వం మద్రాసు విశ్వవిద్యాలయం) శ్రీ యస్. వెంకటగిరిరావు, శ్రీ ఆర్. శ్రీ. వాసు అయ్యంగారు (ఆంధ్ర విశ్వవిద్యాలయం) మొదలగు వారు కూడా దీనిలో పాలుకొందురు వ్యాపకర్తలు స్వామి దయానందసరస్వతి, స్వామి మునానంద, స్వామి శేషాద్రి తీర్థులవంటి యతి శ్రేష్ఠులు, శ్రీ ఎన్ వెంకటరావు, శ్రీ డి. టి. రామాచార్యులు, శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ, శ్రీ యం. వి నరసింహస్వామి మొదలగు పండితులు ఈ సంపుటమునకు సంపాదకులైన ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తిగారిని గూర్చి తమ దర్శనములో ఒకింత చెప్పుట సమంజసం. వీరు (జననము 1924) దిన్నతనములోనే హిందీ, సంస్కృత భాషలలో పాండిత్యాన్ని సంపాదించారు. కొమారుడు దేవీకథకు, తమ్ముడు సత్యకు వ్యాఖ్యానావారి. ప్రస్తుతం వీరు ఆంధ్ర విశ్వ విద్యాలయము తత్త్వశాస్త్ర శాఖాధ్యక్షులు. ప్రొఫెసర్ మూర్తి భారత దేశమందలి పెక్కు విశ్వవిద్యాలయాలలో పరీక్షకులుగ, విద్యాధాన నిర్ణయ సంఘ సభ్యులుగ, యు జి సి వైస్ చైర్మన్ కమిటీలో సభ్యులుగా నున్నారు.

1954 వ సంవత్సరాన వీరు విదేశములకేగి పాశ్చాత్య దేశాలలోని విశ్వవిద్యాలయములను సందర్శించి అందు బోధన, పరిశోధన వర్తనలు సవిగాహన చేసికొని ఈ పర్యటనలోనే వీరు రష్యా, కొరియా, యాస్పర్స్, కార్ల్ బార్త్ మొదలగు మహా విద్వాంసులతో అనేక దార్శనిక సమస్యలను గూర్చి చర్చించిరి. భారత ప్రభుత్వ దేశమున 1956 లో అమెరికా, యూరపు ఖండములందు పర్యటించిన జనరల్ ఎడ్యుకేషన్ కమిటీలో వీరు సభ్యులుగానుండిరి. 1959లో ఫోర్డును పున్నర్మించిన్నట్టు న్యూఢిల్లీ వార్త.

డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి

శ్రీ కొమ్మాకంటి శ్రీనివాసాచార్యులు మొదలగు సంప్రదాయజ్ఞులగు పండితులు కూడా ఇందు విబంధములను వ్రాసిరి.

గ్రంథ విభాగ వివరణ	(మొత్తం పుటలు 848)		విశేషాంశాలు
సమీక్ష	198	పుటలు	
అకారాది వ్యాసాలు	558	,,	మొత్తం రచయితలు - 84
పారిభాషిక పదజాలం సూచి	22	,,	భారతీయులు - 61
(ఆంగ్లం - తెలుగు,	22	,,	విదేశీయులు - 33
తెలుగు - ఆంగ్లం)		,,	అకారాది వ్యాసాలు - 601
ఆధ్యేయ గ్రంథ సూచిక (Bibliography)	16	,,	చిత్రములు - 91

ఈ గ్రంథంలో 190 పుటలకు మించిన సమీక్షను వ్రాసినది ఆచార్య డాక్టర్ కె సచ్చిదానందమూర్తిగారు. ఇందు భారతీయ దర్శనములకు ఎక్కువ పుట లొసంగబడిన భారతీయ అన్యమతములను, దర్శనములను గూర్చి సంక్షిప్తంగా వ్రాయబడెను. ఇందు పాశ్చాత్య పుస్తకాలలో మామూలుగా నుండు పద్ధతికనుగుణ సూత్ర, భాష్య గ్రంథాల ఆధారముపై భారతీయ దర్శనములు (ఆస్తికములు, నాస్తికములు) సూత్ర కృతులతో వివరింపబడినవి. అకారాది వివరణమున అన్యమతములకు, దర్శనములకు ఎక్కువ అవిచ్ఛిన్న, భారతీయ మత-దర్శనములు సంక్షిప్త ప్రతిపాదన జరిగినది. ఇట్లు సమీక్ష, అకారాది వివరణములు పరస్పర పూరకములుగ సాగినవి. దర్శనశాస్త్ర వ్యక్తిగత, వ్యవస్థాపకులు, పద్ధతులు, శాఖలు, పరిణామములను సమీక్షయందు విపులీకరింపబడినవి. (ప్రాస్పెక్టివ్ దర్శనముల సంగ్రహ పరీక్షణయు జరిగినది)

డాక్టర్ సచ్చిదానందమూర్తి

ఈ సంపుటమునకు సంపాదకులైన ప్రొఫెసర్ సచ్చిదానందమూర్తిగారిని గూర్చి ఈ దర్శనములో ఒకింత చెప్పుట సమంజసం. వీరు (జననము 1924) దిన్నతనములోనే హిందీ, సంస్కృత భాషలలో పాండిత్యాన్ని సంపాదించారు. కొమారుడు దేవీకథకు, తమ్ముడు సత్యకు వ్యాఖ్యానావారి. ప్రస్తుతం వీరు ఆంధ్ర విశ్వ విద్యాలయము తత్త్వశాస్త్ర శాఖాధ్యక్షులు. ప్రొఫెసర్ మూర్తి భారత దేశమందలి పెక్కు విశ్వవిద్యాలయాలలో పరీక్షకులుగ, విద్యాధాన నిర్ణయ సంఘ సభ్యులుగ, యు జి సి వైస్ చైర్మన్ కమిటీలో సభ్యులుగా నున్నారు.

1954 వ సంవత్సరాన వీరు విదేశములకేగి పాశ్చాత్య దేశాలలోని విశ్వవిద్యాలయములను సందర్శించి అందు బోధన, పరిశోధన వర్తనలు సవిగాహన చేసికొని ఈ పర్యటనలోనే వీరు రష్యా, కొరియా, కార్ల్ యాస్పర్స్, కార్ల్ బార్త్ మొదలగు మహా విద్వాంసులతో అనేక దార్శనిక సమస్యలను గూర్చి చర్చించిరి. భారత ప్రభుత్వ దేశమున 1956 లో అమెరికా, యూరపు ఖండములందు పర్యటించిన జనరల్ ఎడ్యుకేషన్ కమిటీలో వీరు సభ్యులుగానుండిరి. 1959లో ఫోర్డును పున్నర్మించిన్నట్టు న్యూఢిల్లీ వార్త.

ప్రిన్స్‌టన్ యూనివర్శిటీలో విసిటింగ్ ప్రొఫెసరుగా పనిచేసిరి. అ మేరు కొన్ని జర్మన్, ఇటాలియన్ విశ్వవిద్యాలయాలలో కూడ ఉపన్యాసాల నొసగి వీరు బహు గ్రంథాలు రచించిరి. అందు ముఖ్యములు: రెలేషన్ అండ్ రీసన్ ఇన్ సేంత్, స్టడీస్ ఇన్ ఫ్రాబ్లెమ్స్ ఆఫ్ సిన్, మెటఫిజిక్స్, మేన్ అండ్ ప్రిడం విత్ "రైజిమిక్ అండ్ క్రియేటివ్ వర్సనాలిటీ" అని రా సి. ఆర్. రెడ్డిగారును ప్రాచీన భారతీయ దార్శనిక చింతకుల సాపేక్ష చింతనకే ప్రేరకులని యం ఎన్ రాయ్, గొప్పచూపనిక పూర్ణతతోను, తత్త్వ సమన్వయముతోను గాంచిన పండిత మహత్తరియత్నమును ప్రథమగా మిల్ (pioneer) అని తూక్ మేరిటన్, సమకాలీన భారతీయ దార్శనికులు, విద్వాంసుల అగ్ర శ్రేణిలోనున్న వారని, "ఫిలాసఫీ ఆఫ్ అండ్ వెస్ట్" అను వ్రతికయు ప్రశంసించిన. వీరు 1958 లో ఇండియన్ ఫిలాసఫీ కాంగ్రెసులో తర్క-తత్త్వ మీమాంస శాఖకు అధ్యక్షులు. ఈ సంవత్సరం అఖిల భారతీయ దర్శన పరిషత్తు అధ్యక్షులు.

ఈ విధముగ దేశీయ, విదేశీయ విద్వాంసుల మన్నన్నలందిన, అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన డాక్టర్ కొత్త సచ్చిదానందమూర్తి గారి సారధ్యమున మొట్టమొదటిసారిగా సర్వదర్శన శాస్త్రీయ భావములను తెలుగులో సుబోధకముగ ప్రతిపాదితములగుట ముదావహము. ఈ సంపుటం యీ రూపంలో తెలుగువారి కందజేసిన తెలుగు భాషా సమితి వారు మిక్కిలి అభినందనీయులు.

ఆఫ్రికన్ వలసలలో పోర్చుగల్ దమననీతి

భద్రతాసంఘం చర్చ

న్యూయార్క్, జూలై 22— పోర్చుగీస్ గినీ, అంగోలా, మొజాంబిక్‌లలో తన విధానాలను మార్చుకొనవలసిందిగా పోర్చుగల్‌పై ఆఫ్రికన్ రాష్ట్రాలు చేస్తున్న ప్రతిపాదన గురించి చర్చించడానికి భద్రతాసంఘం నేడిక్కడ సమావేశమౌతున్నది.

ఈ సమస్యపై చర్చ జరపవలసిందిగా దక్షిణాఫ్రికా తప్ప మిగిలిన ఆఫ్రికన్ స్వతంత్ర దేశాలన్నీ భద్రతాసంఘాన్ని కోరినవి. జాతివివక్ష విధానాలను విడనాడవలసిందిగా దక్షిణాఫ్రికాను కోరాలని కూడా ఆఫ్రికన్ రాష్ట్రాలు కోరుతున్నవి.

దక్షిణ ఫిక్రా, పోర్చుగల్ విధానాలు అంతర్జాతీయ శాంతి, భద్రతలకు ప్రమాదకరమని, తమ విధానాలను మార్చుకొనవలసిందిగా జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాలను ఆ దేశాలు నిర్లక్ష్యం చేశాయని ఆఫ్రికన్ దేశాలు ఆరోపించినవి.

మొత్తం 28 మంది సభ్యులతో కౌన్సిల్ ఏర్పడునున్నదని న్యూఢిల్లీ వార్త.

సింహళం కమ్యూనిస్టుల సభలో స్టాలిన్ చిత్రపటం

కొలంబో, జులై 21—కొలంబో నగరంలో నిన్న జరిగిన ఒక కమ్యూనిస్టు సభలో స్టాలిన్ చిత్రపటం కనపడ్డింది. స్టాలిన్ విధానాలను క్రుశ్చెవ్ గుర్తించిన తర్వాత ఇక్కడ కమ్యూనిస్టులు సభలలో స్టాలిన్ చిత్రపటం కనపడడం బహుశా ఇదే ప్రథమం కావచ్చు.

కమ్యూనిస్టు పార్టీకి చెందిన యువజన సంఘంవారు ఏర్పాటు చేసిన ఈ సభలో సింహళ కమ్యూనిస్టు పార్టీలో చైనా అనుకూలంగా వాయకిడుగా పేరుగాంచిన శ్రీ ఎన్. సణ్ముగతాసన్ ప్రసంగిస్తూ కార్మికులు బూర్జువాలను వ్యతిరేకంగా కేవలం పార్లమెంటరీ పద్ధతులద్వారా మాత్రమే తమ పోరాటాన్ని కొనసాగించకూడదని అన్నారు.

పార్లమెంటరీ వ్యవస్థలో శాంతియుత పద్ధతులద్వారా విజయం సాధించలేనప్పుడు ఇతర మార్గాలద్వారా విజయం సాధనకు శ్రామికవర్గం సిద్ధం కావాలని ఆయన ఉద్ఘాటించారు.

ఢిల్లీలో నాటక ప్రదర్శనల ప్రాముఖ్యం

హైదరాబాద్ సభలో డాక్టర్ గోపాలరెడ్డి వివరణ

హైదరాబాద్, జులై 22—కేంద్ర రేడియో సమాచార శాఖామంత్రి డాక్టర్ వెజవాడ గోపాలరెడ్డి నిన్న సాయంకాలం ఇక్కడ గాంధి భవన్ ఆడిటోరియంలో కేంద్ర నాటక సమాజ్ వారిచే హిందీ నాటకాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ నాటకబృందం హైదరాబాద్, ఇతర దక్షిణాది రాష్ట్రాలలో పర్యటించడం ఇదే ప్రథమమని డాక్టర్ గోపాలరెడ్డి ఈ సందర్భంలో చెప్పారు.

దినోదం కలిగించే ఉత్తమ సాధనాలలో నాటక ప్రదర్శన ఒకటని, నాటకాలు ప్రదర్శించే వారిని ప్రజలు ప్రోత్సహించాలని, విస్మరించరాదని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రజాకళా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఈ పథకం అధ్యక్షత వహిస్తూ హైదరాబాద్‌లో జరిగిన నాటక శాల నిర్మాణానికి అయ్యే ఖర్చులు కొంత కేంద్ర కళా కళా అభివృద్ధి మంత్రిత్వ శాఖ భరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రారంభంలో సాంగ్స్ డ్రామా డివిజన్ డైరెక్టర్ లెఫ్టినెంట్ కర్నల్ హెచ్. వి. గుప్తా కేంద్ర మంత్రి శ్రీ గోపాలరెడ్డికి స్వాగతం చెప్పారు.

తరువాత నాటక బృందం జాతీయ సమైక్యంపై "ధర్మశాల" అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించింది.

ఈ బృందం హైదరాబాద్‌లో పదిరోజుల పాటు వివిధ నాటకాలను ప్రదర్శిస్తుంది.

రాత్రి "ధర్మశాల" హిందీ నాటక ప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ నవీన్ అధ్యక్షత వహించారు.

కేంద్ర రేడియో, సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన "సాంగ్స్ డ్రామా డివిజన్" ఈ నాటకాన్ని సమర్పిస్తున్నది.

శ్రీ హెచ్ వి గుప్తా అహుతులకు స్వాగతం చెబుతూ, 1959 లో ఢిల్లీలో కేంద్ర నాటక సమాజ్ ఏర్పడిన ఈ బృందం ఇప్పటికే జమ్ము కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో నాటకాల ప్రదర్శించినదని, ఇది జాతీయ సమైక్యాన్ని పెంపొందించడానికి ఉద్దేశింపబడినదని చెప్పాడు.

దినవాక్యం

వీధిలైట్లు లేని విజయవాడ నగరం

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికొరత నివారించే నిమిత్త, విద్యుచ్ఛక్తి వాడకంలో కటినమైన పొదుపును ప్రవేశపెట్టారు.

ఈ పొదుపు పథకం అమలుద్వారా విజయవాడ వీధిలైట్లలో సగానికి సగం వెలగడంలేదు. ఒకలైట్ స్తంభం తరువాత స్తంభానికి ఇల్పు తీసివేసి ఆ విధంగా ఒకదాని తరువాత ఒకటి వెలిగేటు చేశారు.

గుణదల కంట్రోల్‌లో వున్న మొగల్ రాజపురం ఏరియాలో మొగల్‌రాజపురం, వుడ్‌పేట, బాలవ, ప్రకాశ నగర్, హనుమంతరాయ నగర్; కస్తూరిబాయి పేటలలో మొత్తం 190 వీధిలైట్లువున్నా, అందులో 80 కంటె ఎక్కువ వెలగడంలేదు.

ఈ వెలిగే లైట్లకైనా నాణ్యతగల ఇల్పులు కాక నాసిరకానివి పెడుతుండడంతో స్తంభం కదిలినా, గాలి వీచినా అవి వెంటనే ఆరిపోతుంటాయి. ఆ స్థానంలో మరొక కొత్త ఇల్పు పెట్టడానికి రోజులు, వారాలు, నెలలు గడచిపోతున్నాయి. విజయవాడలో గల లైట్లన్నీ ఈ స్థితిలోనే వున్నాయి.

వీధిలైట్లు లేకపోవడంతో మనుషులు నడవడానికి చాలా భయపడుతున్నారు. అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ స్థితి ఇలాగే కొనసాగితే దొంగతనాలు, దోపిడీలు హెచ్చుగా జరిగే అవకాశ మున్నదని పుర జనులు ఆందోళన చెందుతున్నారు.

"ఒక పౌరుడు"

ఎస్. సి. సి. విద్యార్థులకు మార్కులు కేటాయింపు

ఎస్. సి సి విద్యార్థులకు అదనంగా మార్కులు కలపడంద్వారా ఆంధ్ర విశ్వవిద్యాలయ ప్రాంతంలోని వారికి రెండు పద్ధతులను కలగచేయడం విషయంలో శ్రీ సురేంద్రనాథ్ బెనర్జి వ్రాసినలేఖ తదిని, హర్షించాము.

ఈ సందర్భంలో మరొక ముఖ్యమయిన అంశాన్ని గురించి ప్రజలదృష్టికి తీసుకురావాలి.

నెల్లూరు, కర్నూలు, చిత్తూరు మున్నగు జిల్లాలకు చెందినవిద్యార్థులు, ఆంధ్రలయోలా కళాశాలలాంటి కళాశాలలో విద్య నభ్యసించిన పక్షంలో, అదే జిల్లాలకుచెందిన ఇతర విద్యార్థులు ఎస్ సి సి లో కలిగిన పొందినప్పటికి ఈ విద్యార్థికి కలిసిన అయిదు మార్కులు ఆ విద్యార్థి పొందడం లేదు. ఈవిధంగా ఒకే ప్రాంతానికి చెందిన అర్హతగల విద్యార్థులు, తమ విద్యను, వేరొక విశ్వవిద్యాలయాలలో కొనసాగించిన కారణంగా ఒకరికి పెద్దమార్కులు అధిక ప్రయోజనాన్ని పొందుతున్నారు.

ఈ విధమైన వ్యత్యాసాన్ని దూరమవడానికి ఎన్. సి. సి విద్యార్థులకు అదనంగా కలిసిన మార్కులను పరీక్షకాలాలలో విద్యార్థులను ఎన్నిక చేసుకొనడంలో పరిగణించ ఉండదు. ఈ మేరకు ప్రభుత్వం తక్షణ చర్యలు గైకొనాలని ఆశిస్తున్నాను.

పి. రామకృష్ణప్పా రావు,
విజయవాడ.

సెక్రటేరియల్ కోర్సు

హైస్కూల్‌లోను, హయ్యర్ సెకండరీ స్కూల్స్‌లోను సెక్రటేరియల్ కోర్సు ప్రవేశపెట్టి చాలకాలం కానస్తూంది. కాని ఆ సంవత్సరా కానంవత్సరం పరీక్షఫలితాలు తక్కువగా లేవు. కారణం అన్ని పట్టణాలలోను షార్టుహాండ్ కొంచెం కష్టమైనదనుగన పాఠం మంచి తగిన తర్ఫీదు లేకపోతే ప్రత్యేకంగా ఆ పట్టణాలు వ్యాపారపరంగా కష్టం యస్. యస్. యల్. సి. విద్యార్థులకు షార్టుహాండ్, బుక్ కీపింగ్ రెండు కలిసి ఏవరేజి చేయడం జరగుతుంది కాని 7 వ ఫారం విద్యార్థులకు ఆ అవకాశం లేదు. లాంగ్వేజెస్‌లో 40 శాతం నాన్ లాంగ్వేజెస్‌లో 35 శాతం రావాలి.

అంతేకాకుండా హయ్యర్ సెకండరీ కోర్సులో జనరల్, కామర్షియల్ అని మూడు తెగలుగా వున్నాయి. జనరల్ కాంపోజిట్. విద్యార్థులకన్నా పైకుంచి టి 4 గ్రూపులుగా ఏర్పడుచారు మొదటి గ్రూపు తెలుగు, రెండవ గ్రూపు ఇంగ్లీషు, మూడవ గ్రూపు లెక్కలు ఫిజికల్ సైన్సు నాచురల్ సైన్సు, హిస్టరీ సివిక్సు నాలుగవ గ్రూపు హిందీ.

కాని సెక్రటేరియల్ విద్యార్థులకు మూడు గ్రూపులుగానే ఏర్పడి చాలు. మొదటి గ్రూపు తెలుగు, 2వ గ్రూపు, ఇంగ్లీషు 3వ గ్రూపు లెక్కలు, పైపు బుక్‌కీపింగు షార్టుహాండ్ కామర్సు, హిస్టరీ సివిక్సు మొత్తం ఆరు పట్టెడ్డుంబు ఒక్క గ్రూపులోనే చేయడం చాలా అన్యాయం. సాధారణంగా సెక్రటేరియల్ విద్యార్థులు మూడవ గ్రూపులో షార్టుహాండ్‌లోనే తప్పుతు లాడు. ఆ ఒక్క పట్టెడ్డు బోధన వల్ల మొత్తం గ్రూపు అంతాకట్టు కోవాలి. పైపు కూడా ఆ గ్రూపులోనే వుండం వల్ల పైపు మిషనను పరీక్షకొకసారి మెకానిజమ్‌కొకసారి తీసుకు వెళ్ళడం వల్ల ఏపరీక్షమైన తప్పులు భరించవలసి వస్తుంది. దీని వల్ల విద్యార్థులలోవున్న ఆసక్తి తగ్గిపోతుంది.

కాబట్టి ప్రభుత్వం వారు పై విషయాలను దృష్టిలో ఉంచుకొని మోడ్రన్ పద్ధతిలో పరీక్షలు జరిపి, పరీక్షలు పాఠకారం బుక్ కీపింగు, షార్టుహాండ్ కలిపి రాయాలి. సీమ తెలంగాణాలలో వాతావరణం ఏవరేజి చేయడమో, షార్టుహాండ్‌మాత్రమే పోటీగా వుండాలి.

పైపు రైటింగ్‌నుంచి వేరే

ఆంధ్రజ్యోతి వారపత్రిక

ప్రతి మంగళవారం ప్రచురణ

మేరీ లింకన్ అపూర్వగాథ

(గతవారం తరువాయి)

యుద్ధం రోజు రోజుకూ ఉధృతమౌతూ వున్నది సైనికుల మరణాలు పెద్ద సంఖ్యలో వినవస్తున్నాయి లింకన్ పై విమర్శలు దెక్కువైనామేగాని ఆ వైట్ హౌస్‌లో పృతశోక తో ఉలవుటిన్నవ్ వారిపై సానభూతి ప్రకటించేవారు లేరు. యుద్ధ సమయంలో అందులోనూ ఏప్రిల్ మరణ సమయంలోనూ వైట్ హౌస్‌లో మేరీ చేయబడ్డ ఆ ఫిబ్రవరి నాటి విందునగూర్చి చాల తీవ్రమైన విమర్శలు వచ్చాయి, అంతే కాక, మేరీ తిరుగుబాటు దారులలోవున్న శత్రు అన్నతు రహస్యంగా వార్తలు చేరవేస్తోంది అన్న నీలాపనింద ప్రాకిపోయింది లింకన్ గ్రాని, మేరీగాని ఇటువంటి విమర్శలకు వింధలకు భయపడలేదు తమ కర్తవ్యాన్ని ధైర్యంగా నిర్వహిస్తూ పోయారు

మరణం మేరీ కుటుంబాన్ని వదలిపోలేదు. తిరుగుబాటు దారులలో చేరిన మేరీ అన్నలు ఉత్తరు ఆ ఏప్రిల్ నెలలోనే కాల్చివేతకు బడ్డారు. అమె దుఃఖం అనుమానానికి దారితీస్తుందేమో నని, మేరీ రాత్రులు మాత్రమే తన వరకగదిలో ఏకాంతంగా వెక్కి వెక్కి ఏడ్చేది.

రెండు సంవత్సరాలు మేరీని మానసిక బాధలనుంచి కొంచెం దూరంచేశాయి రోజు రోజుకూ క్షీణిస్తున్న లింకన్ ఆరోగ్యం. గాయపడిన సైనికులకు పరిచర్య చేయవలసిన అవసరం రెండవది 1862 లో దాదాపు ఆ సంవత్సరమంతా ప్రతి రోజూ ఏప్రిల్ నెల్లోనూ అస్పత్రులకుపోయి గాయపడిన సైనికులకు తాను చేయగల సహాయం చేస్తూ వచ్చేది అస్పత్రులలో పొడుగ్గా నేసిన మంచాల వరుసల మధ్యగా ఎడుస్తూ ప్రతి సైనికునీ చిరునవ్వుతో పలకరించి, వారి కష్టసుఖాలను సానుభూతితో వింటూ వారికి తాత్కాలిక బాధోపశమనం చేస్తూ వుండేది వారికి పండ్లు రొట్టెలు తాను స్వయంగా తయారుచేసిన వంటకాలు రకరకములైనవి తెచ్చిపెట్టేది. ఆ సైనికులు యీ మాతృమూర్తి సేవకు పులకరించేవారు. ఈ విధంగా మేరీ యుద్ధ సమాప్తి అగేరోజు వరకూ చేస్తూనే వచ్చింది. మేరీ సేవను ప్రశంసిస్తూ తుక పత్రిక "శ్రీమతి లింకన్ మన గాయపడిన సైనికుల సహాయార్థమై తన డబ్బు సొమ్ముతో బట్టలు చేసింది ఇతర స్త్రీలకంటె అమె ఇచ్చిన ధనమూ, అమె చేసిన సహాయమూ చాలా ఎక్కువ " అంటూ వ్రాసింది, ఈ పొగడ ఒక మనహాయింపు మాత్రమే ఏ దుకంటే కొన్నిచ తికలు "మేరీ లింకన్ సైనికులయెడ ఉదాసీనతచూపింది" అని తిట్టాయి కాని విల్లీ మరణానంతరం మేరీలో కీర్తికాంక్ష నశించింది. విందలనూ, ఆతిథ్యములనూ తెంబరీ అమె ఉదాసీనభావంతో చూసింది అంతేకాదు. విల్లీ మరణంతో అమెలోని ఉత్సాహం పూర్తిగా మృగ్యమైంది ఉత్సాహంతో అందరిని పలకరించి తన సహజ హాస్య ధోరణిలో ప్రతివారినీ నవ్విస్తూ వుండే మేరీ ఇప్పుడు అతి గంభీరురాలై ఏకాంతాన్ని ఎక్కువ అనుభవిస్తూ వుండే ప్రతిష్టకోసం రాజమర్యాదకోసం వైట్ హౌస్‌లో జరుపబడే విందులు వినోదాలను దాదాపు మానేసి నెలలు మాన్పించింది. అవన్నీ అమె దృష్టిలో హాస్యాస్పదంగా మారాయి కాని మేరీకి ఈ లాంఛన పూర్వకమైన మర్యాదలు ఆపడానికి వీలులేక పోయింది మరణ సూతన సంవత్సరాది ఉత్సవంలో వినోదాలు అయినాయి వైట్ హౌస్‌లో

ఎన్ని చేసినా మేరీకి లింకన్‌కి విమర్శలు తప్పలేదు 'మేరీ లింకన్‌ను విమర్శిస్తూ వచ్చే ఉత్తరాల ప్రవాహాన్ని ఎవరూ ఆపలేకపోయేవారు " అంటూ అమె కార్యదర్శి విల్యమ్ స్టాడార్ అన్నాడు ఆ ఉత్తరాలను అతనూ తదిపేవాడు వాటిని చూచి మేరీ. ఈ విమర్శలు ఇంగి వరకు నన్ను ఎంతగా బాధిస్తాయో చెప్పలేను అనేకసార్లు కాని పిల్లీ మరణం నాకు పిలవైన దుఃఖం అంటే ఎమిటో నేర్పి పోయింది అనాటి నుంచీ యీ విమర్శనా బాణాలు నన్ను గాయపరచే శక్తిని కోల్పోయినాయి అన్నది.

1863 జులైలో మేరీకి పెద్ద బండి ప్రమాదం జరిగింది వేగంగా వెళ్ళుగుర్రాల బండి నుండి అమె దూరంగా విసరివేయబడింది ఆ విసురుకు అమె ఒక రాతిపై పడిదవలన, తల వెనుక భాగంపై పెద్ద గాయమైంది. అప్పటినుంచీ తలలో విపరీతమైన నొప్పి వస్తూ వుండేది.

ఆ శరత్కాలంలో మేరీ చెల్లి ఎమిలీ వైట్ హౌస్‌కి వచ్చింది. అమె భర్త తిరుగుబాటుదారుడు అవడంవల్ల యుద్ధంలో తనవడ్డాడు. శత్రువడానికి చెందిన వ్యక్తిని వైట్ హౌస్‌లో వుంచుకొనుటవల్ల లింకన్, మేరీలు తీవ్రమైన విమర్శలకు గురైనారు, మేరీ అమెను హృదయ పూర్వకంగా ఆహ్వానించి, ఎమిలీని కౌగిలించుకొని "ఎమిలీ, నీ మైనా నన్ను ప్రేమిస్తున్నావా చెప్పు ఎవ్వరూ నన్ను అర్థంచేసుకోలేదు. అంతా ఉత్తరాది వారు. ఇటు దక్షిణాది వారు అన్నీ తప్పులకు నేనే కారణాలను నన్ను నిందిస్తూ నిందమోపుతూ వుంటారు" అంటూ బోరుమంటుంది

మరుసటి రోజు మేరీ క్షేమం కోరి ఎమిలీని తూచ లింకన్‌తోపాటుగా కుటుంబసమేతంగా తమవద్ద కొన్నిరోజులు గడపమని కోరారు. సైనిక వందనం స్వీకరిస్తూ వుంది అందుకు అమెను లింకన్ భార్య అని అనుకోవడం జరిగింది. అలవ్యంగా చేరిన మేరీ చెవులకు తగిలింది. భయంకరమైన అర్థంతో మేరీ ఊగిపోయింది ఆ విషయాన్ని నమ్మడం కష్టమైంది శ్రీమతి గ్రాంట్‌ను పిలవటానికి మేరీ. మర్యాదగా పల్కరించవచ్చిన శ్రీమతి ఓర్డని అనరాని మాటలన్నది. దానితో శ్రీమతి ఓర్డ్ ఏడుస్తూ బయటకు వచ్చింది. వరాయి స్త్రీ తన వద్ద ప్రక్కన పడివుందిలో నడవడాన్ని మేరీ సహించలేకపోయింది, ఈ రకమైన స్త్రీ స్వేచ్ఛ మేరీకి గిట్టదు. అమె ఇటువంటి నాగరికతకు అలవాటుపడలేదు.

ఆ రోజంతా మేరీ ఈ ఉన్మత్తస్థితిలోనే వుంది. అందరి యెదుటా లింకన్‌ను తిట్టిపోసింది. మనసును అదుపులో పెట్టుకోలేని వ్యక్తివలె అమె ప్రవర్తించింది, అందరూ మేరీ ఈ విపరీత ప్రవర్తనను నిందించినవారే, కాని ఒక్క వ్యక్తి మాత్రం అమెను అర్థం చేసుకున్నాడు. బారతో విందిన కర్లతో మేరీ పెద్దచేరి. "మదరీ మదర్," అంటూ అమెను సమీపించినవే వున్నారు. ఆ మరునాడు అందరూ అమె ఆరోగ్యం గూర్చి లింకన్‌ను అడిగినప్పుడు "అమె ఆరోగ్యం బాగులేదు." అని జవాబిచ్చాడు. అన్న సత్యమే ఇది మరి.

లింకన్, మేరీలు వాషింగ్టన్‌కు తిరిగి వస్తున్నారు. దారిలో వారు కేమ్బ్రిడ్జ్ దాటుతూ వున్నారు. ఆ నది ప్రక్కనే పాడుపడిన ఒక శ్మశానవాటిక వున్నది. ఆదవి పూలగుబురులతో, చెట్లతో ఆ స్థలమంతా నిండి ప్రశాంతంగా వుంది, లింకన్, మేరీలు ప్రశాంతంగా వుంది, లింకన్, మేరీలు మానసిక వ్యథ మరచ్చడూ అనుభవించి యుదలేదు, లక్ష ఆలోచనలతో ఆయన రోజురోజుకూ క్రుంగిపోతూవున్నాడు. ఎన్నో బాధ్యతలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తీవ్రమవుతూ వుంది. మరోవైపు మరణాలు ఎన్నికలు వచ్చాయి లింకన్ ఎన్నికలలో పోటీ చేయాలి. జులైనెలలో శత్రువులు పొర్టుసైవెన్‌కి దగ్గరగా వచ్చారు. అక్కడి

హేమలతా లవణం

పిరంగిమోతలు వైట్ హౌస్‌కి వృద్ధంగా వినవిస్తూ వుండేవి. మూడురోజులు నగరమంతా భయాందోళనలతో ఉడికిపోయింది ఆటు యుద్ధపరిస్థితులు, ఇటు లింకన్ పరిస్థితి రెండూ మేరీని బాగాకుంగదీస్తున్నాయి లింకన్ ఎన్నికలలో గెలిచేది అనుమానాస్పదంగా వుంది. ఇవి మేరీని మరీ భయపెట్టింది. ఎందుకంటే మేరీకి అప్పులు బాగా పెరిగాయి. లింకన్‌కు తెలియకుండ ఎన్నో అప్పులు చేసింది మేరీ ఒకవేళ లింకన్ ఓడిపోయినట్లయితే అప్పుల విషయం బయటపడకుండే అనే భయం అమెను రాత్రింబగళ్ళు వెన్నాడుతూ వుండేది.

ఎన్నికల సమరం ముగిసింది. లింకన్ మళ్ళా అధ్యక్షుడిగా ఎన్నికైనాడు కాని మేరీ బాధ తగ్గలేదు. ఎందుకంటే లింకన్ శారీరంగా, మానసికంగా శగ్గిపోయాడు. ఆయన మళ్ళా కోలుకొనేట్టులేదు. ఆయన పూర్తిగా కన్పిపోయాడు "ఇక నేను కాంతిని చూడలేను. ఈ యుద్ధం నన్ను ఏ విధమైనా వుండ" అంటూ "అంకుల్ టామ్స్ కాబిన్" నవలా రచయిత్రి హారియట్ స్టౌవేతో అన్నాడు.

అది 1865 మార్చి 4 ఆకాశం కారుమబ్బులతో నిండి, కురుభవృష్టి కడుస్తూ వుండగా తెలవారింది. ఆ రోజు లింకన్ రెండవసారి అధ్యక్ష పదవి స్వీకరించేరోజు. లింకన్ తన ప్రారంభోపన్యాసం చెప్పవలసి వేళకు సైకి ఎక్కగానే వర్షం ఆగింది. సూర్యకిరణాలతో లింకన్ ముఖం ప్రకాశించింది. "సోదరులారా! ద్వేషరహితమైన స్నేహంతో అందరియెడ సహృదయతో మెలుగుతూ, సత్యాన్ని ఊతగావట్టుకొని మనంచేయబోయే కార్యాన్ని సాధిద్దాం. దేశానికి తగిలిన గాయాన్ని మాన్పుతూ. దేశం కోసం యుద్ధంలో వున్న మన సైనిక సోదరులు యోధులు; భర్తలను కోల్పోయిన స్త్రీల యెడ; తండ్రులను కోల్పోయిన అనాథులయెడ శ్రద్ధను చూపుదాం. అనుకున్నది. ఆశించినది పూర్తి అయితే. అదే మనకు శాంతి శాశ్వతంగా శాంతిని స్థాపించుటకగాను, మన చిరకాల వాంఛితాన్ని నెరవేర్చుటకుగాను చేయవలసినదిందా చేద్దాం" అంటూ ఉద్బోధించాడు.

యుద్ధ తీవ్రత తగ్గుకూవుంది. విజయలక్ష్మి లింకన్ వైపునకే నడచి వస్తూవున్నది. అధ్యక్ష పదవి స్వీకరించిన ఒక నెలకు. వర్జీనియాలో వున్న సైనిక ప్రధాన కార్యాలయం నుండి జనరల్ గ్రాంట్ లింకన్‌ను ఆహ్వానించారు. లింకన్ పెద్ద కొడుకు రాబర్ట్ ఆ సైన్యంలోనే సైన్యాధికారిగా వున్నాడు ఆ ఆహ్వానాన్ని పురస్కరించుకొని లింకన్, శ్రీమతి మేరీ లింకన్, శ్రీమతి గ్రాంట్‌లు కలసి వర్జీనియా కు ప్రయాణమైనారు లింకన్ ముందుగా వెళ్ళారు. తరువాత మేరీ శ్రీమతి గ్రాంటు వెళ్ళారు. వీరిద్దరూ వెళ్ళడం ఆనవాయం అయింది. సైనిక పెరేడ్ ప్రారంభమైంది లింకన్ గుర్రముపై స్వారీ చేస్తూ సైనిక వందనం స్వీకరిస్తున్నాడు. ఆ సైన్యాధికారి జనరల్ ఏర్డ్ - ఓర్డ్ అతనిభార్య శ్రీమతి ఓర్డ్‌లూనని, శ్రీమతి ఓర్డ్ ప్రత్యేకంగా మేర్పాటు చేయబడిన బాక్సులో లింకన్, మేరీలు ఆసీనులయ్యారు. ఆరోజు "అపర్ అమెరికన్ కజిన్" (మా అమెరికా సోదరుడు) అనే నాటకం ప్రదర్శిస్తూ ఉన్నారు

లింకన్, మేరీలు ఇద్దరూ నాటకాన్ని చూస్తూ వున్నారు. నాటక మధ్యలో మేరీ లింకన్‌కు చాలా దగ్గరగా జరిగి అయనపై వాలిపోయి "మనం ఇలా వుండడాన్ని చూచి మిస్ హాస్ ఏ మను కుంటూవుందో?" అన్నది (మిస్ హాస్ ఆరోజు వారికి ఆతిథ్యమిచ్చి వారి ప్రక్కనే కూర్చున్నది) దానికి లింకన్, "అమె ఏమీ అనుకోదు మనలను చూచి" అన్నాడు ఇవే వారి ఆఖరి మాటలు.

రాత్రి పదిదాటింది. మేరీ చెయ్యి లింకన్ ఒడిలో వున్నది. లింకన్ ఆ చేతిని మృదువుగా పట్టుకొని తదేకంగా నాటకాన్ని చూస్తూ వున్నాడు. 'ధార్మిక విప్లవ' అన్న శబ్దం హాలంతా వినిపించింది. ఒకక్షణం ఏమి జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. కాని మరు క్షణంలోనే అధ్యక్షుని బాక్సు వైపు నుంచి ఒక స్త్రీ ఆర్తనాదం వినిపించడంతో ఏమి జరిగిందో అందరికీ అర్థం అయింది. మేరీ భయంతో పిచ్చిగా అరుస్తూవుంది లింకన్ గుండు దెబ్బతగిలి బాక్సు ముందు భాగంపై స్పృహతప్పి ఒరిగి పోయాడు ఇదంతా ఒక్కక్షణ కాలంలో జరిగిపోయింది. కాలంగడచిన కొలదీ అందరి వివరం తగ్గిందికాని; ఒక వ్యక్తి హృదయంలో అది గడ్డకట్టుగానే పోయింది. శవం స్ట్రింగ్ ఫీల్డులో సమాధి చేయబడింది. "ఎవరినీ ద్వేషించక, అందరినీ హృదయ పూర్వకంగా ప్రేమిస్తూ, సత్యాన్ని దృఢంగా పట్టుకొని అనుకొన్న పనిని సాధిద్దాం" అన్న ఆయన రెండవసారి అధ్యక్షపదవీ స్వీకార సమయంలో ఇచ్చిన ప్రారంభోపన్యాసాన్ని అంత్య క్రియల తరువాత తదుపడబడింది.

ఆది 1865 మే నెల. ఒకనాటి ఉదయం సంధ్యావేళ, జీవితయానంలో అనేక దెబ్బలు తిని, అలసిపోయిన ఒక వ్యక్తి అమెరికా అధ్యక్షుని భవనపు మెట్లు ఒక్కొక్కటే దిగి వెళ్ళిపోయింది. మళ్ళా యెప్పుడో తిరిగి రాలేదు.

స్ప్రింగ్‌ఫీల్డులో వుంటే తన పాత స్నేహితులు జ్ఞాపక మొస్తాయనే భయంతో, మేరీ కొంతకాలం చికాగోలో గడిపింది లింకన్ పదవి వెళ్ళిన అస్తిని అయన ఇద్దరు పుత్రులు, మేరీ పంచుకొన్నారు. ఆ తరువాత ఐదు సంవత్సరాలకు మేరీకి కొంత పెన్షన్ ఇవ్వడానికి కాంగ్రెస్ నిర్ణయించింది లింకన్ కనిపోయిన తర్వాతకూడా మేరీకి సానుభూతి లభించలేదు. లింకన్, మేరీలనుమొదటినుంచీ వెన్నాడుతూవారిని విందలపాలుచేసిన హెర్డన్ లింకన్ మరణానంతరం మరికొన్ని పుకారులు లింకన్‌పై పుట్టించాడు, మేరీ భరించలేనంత అవమానానికి గురిఅయింది.

లింకన్ తరువాత మేరీ బోగట్టా బాలాన్ని అమె చిన్న కొడుకు టాడ్ వహించాడు. 1871 లో మేరీకి ప్రియమైన టాడ్ బల్సు చేసి శిక్షకి మరికొంత కాలం కారణమైనాడు. టాడ్ కోసం రాలు లేకపోయింది. టాడ్ తరువాత మేరీ భారం పెద్దకొడుకు రాబర్ట్ వహించాడు. కాని రాబర్ట్ దగ్గర మేరీకి కనువు తక్కువ

ఆ తరువాత మరి నాలుగు సంవత్సరాలకు అన్నది (మిస్ హాస్ ఆరోజు వారికి ఆతిథ్యమిచ్చి వారి ప్రక్కనే కూర్చున్నది) దానికి లింకన్, "అమె ఏమీ అనుకోదు మనలను చూచి" అన్నాడు ఇవే వారి ఆఖరి మాటలు.

రాత్రి పదిదాటింది. మేరీ చెయ్యి లింకన్ ఒడిలో వున్నది. లింకన్ ఆ చేతిని మృదువుగా పట్టుకొని తదేకంగా నాటకాన్ని చూస్తూ వున్నాడు. 'ధార్మిక విప్లవ' అన్న శబ్దం హాలంతా వినిపించింది. ఒకక్షణం ఏమి జరిగిందో ఎవరికీ అర్థం కాలేదు. కాని మరు క్షణంలోనే అధ్యక్షుని బాక్సు వైపు నుంచి ఒక స్త్రీ ఆర్తనాదం వినిపించడంతో ఏమి జరిగిందో అందరికీ అర్థం అయింది. మేరీ భయంతో పిచ్చిగా అరుస్తూవుంది లింకన్ గుండు దెబ్బతగిలి బాక్సు ముందు భాగంపై స్పృహతప్పి ఒరిగి పోయాడు ఇదంతా ఒక్కక్షణ కాలంలో జరిగిపోయింది. కాలంగడచిన కొలదీ అందరి వివరం తగ్గిందికాని; ఒక వ్యక్తి హృదయంలో అది గడ్డకట్టుగానే పోయింది. శవం స్ప

ఎ. పి. సి. సి. ఎన్నికల వ్యవహారం

కొత్తగా 12 మంది డి.ఆర్.ఓ.ల నియామకం

మూడు-నాలుగు రోజులలో జరగగలదని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జూలై 21—

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా కొత్తగా పన్నెండు మందిని మూడు నాలుగు రోజులలో నియమించడం జరుగుతుందని కేంద్ర హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నేడిక్కడ వెల్లడించారు.

అయితే ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీ తులసీ దాస్ ఇప్పటి వరకు 17 మంది రాష్ట్రపతులను జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించారని వారిలో 12 మంది ఈ నియామకానికి అంగీకరించి లేదని అందువల్ల కొత్తగా ఈ నియామకాలు జరగవన్నవని ఆయన అన్నారు.

హోం మంత్రి శ్రీ శాస్త్రి నేడు కాంగ్రెస్‌లోని రెండు పక్షాల నాయకులను కలసి కొన్ని జిల్లాలకు తర్వాత సాయంత్రం వరకూ ప్రకటించేటట్లు మాట్లాడుతూ ఇప్పుడే రెండు పక్షాల మధ్య సామరస్యం పారిపడడానికి అవకాశం కలిపిస్తున్నదని అందువల్ల పై నియామకానికి దోహదమిచ్చే తప్పక తీసికొనగలనని, ఐక్యమత్యాన్ని దూరం చేసేవుపలేని నియామకాన్నా.

శ్రీ శాస్త్రి ఈ రాత్రి తిరిగి ఢిల్లీ వెళ్లిపోయారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బ్రహ్మయ్య, ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి, మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శ్రీ ఎం.ఆర్ అప్పారావు పూర్వర్లతోను ప్రతిపక్షాల వర్గానికి చెందిన శ్రీయుతులు అల్లూరి సత్యనారాయణరాజు, పి. రాజాగారలతోను శాస్త్రి నేడు తర్వాత జరిపారు

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా శ్రీ ఖాదీవ నియమించిన రాష్ట్రపతులు స్థానాలే కొత్తవారిని నియమించేయడానికి పి. పి. నిలోని అధికార వర్గం యత్నిస్తున్నదని.

అయితే ఈ రాష్ట్రపతుల నియామకం వల్ల ప్రతిపక్షవర్గం ఇదివరకే తన హర్షాన్ని తెలిపింది.

ఉభయ పక్షం నాయకులతో జరిపిన చర్చలలో ఐకమత్యం ఆవశ్యకతను గురించి కూడ చెప్పినట్టు హోమ్ మంత్రి వివరించారు.

అయితే ఐకమత్యం ఇంకా ఒక ఆశ మాత్రంగానే నున్నదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా అవునని ఆ ఆశ ఇంకా నెరవేరలేదని హోం మంత్రి చెప్పారు.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల నియమకాన్ని గురించిన ఒక ప్రశ్నకు శ్రీ శాస్త్రి సమాధానమిస్తూ మీలో మీకు నమ్మకం లేనప్పుడు ఐయిన వారిని చేయక తప్పదని కొత్తగా నియమించే జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లలో కూడా ఐయిన వారిని చేయడం జరగవచ్చునని అన్నారు

ఎన్నికల పర్యవేక్షణకు ఎ. ఐ. సి. సి. కి తరపున ఒక ప్రకటన రాగలదా అన్న ప్రశ్నకు హోం మంత్రి సమాధానమిస్తూ ఈ వ్యవహారాలు పరిష్కారానికి ఎ ఐ సి సి. తనను నియమించినదని ఆయన చెప్పి తాను ఎ ఐ సి సి ప్రతినిధినేకదా అన్నారు.

ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్‌కు సలహాలు యివ్వటం, ఏవైనా తగాదాలున్నట్లయితే పరిష్కారానికి తోడ్పడడం తన కర్తవ్యమని శ్రీ శాస్త్రి చెప్పారు.

ఐకమత్యం కోసం నాయకులకు తాను విజ్ఞప్తి చేశానని ప్రతి పోట కూడా సంస్థలో ఐకమత్యం వుంటే అది మంత్రి వర్గంలో ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు.

పార్టీలో మెజారిటీ, మైనారిటీ వుండవచ్చునని అయితే వాటి మధ్య కొద్దిగానైనా ఐకమత్యం వుండాలని శ్రీ శాస్త్రి చెబుతూ మెజారిటీ వర్గం మైనారిటీ వర్గాన్ని తనతో కూడా తీసుకు వెళ్ళాలన్నారు.

తాను ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రితో మాట్లాడినప్పుడు ఆయన కూడా ఐకమత్యం నెలకొల్పడం వల్ల చాలా ఆతుర చూపారని ఇది సంతోషదాయకమని శ్రీ శాస్త్రి చెప్పారు.

ప్రస్తుత మంత్రివర్గం ఒకే వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తుందని. దానిని విస్తృత ప్రాతినిధికపై పునర్మించాలని ఇది పంలో కాంగ్రెస్ అధ్యక్షులు చెప్పారని దానిని గురించి మీ అభిప్రాయం ఏమిటని ప్రశ్నించగా హోం మంత్రి సమాధానం చెబుతూ మంత్రి వర్గ వ్యవహారాలతో తనకు సంబంధం లేదని సంస్థ వ్యవహారాలనే తాను పరిశీలించ గలనని అన్నారు.

పోతే విస్తృత ప్రాతినిధిక అన్నదానికి అంతు ఏమిటని అయన అన్నారు.

కార్వార్‌వద్ద రెండు టాక్సీలు ఢీ

అయిదుగురికి గాయాలు: ఒకని దుర్మరణం

కార్వార్, జూలై 22— కార్వార్-కోడిబాగ్ రోడ్డుమీద నిన్న వేగంగా ప్రయాణం చేస్తున్న రెండు టాక్సీలు ఢీకొన్న ఫలితంగా వాటిలో ప్రయాణంచేస్తున్న 12 మందిలోను అయిదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఒకరికి అనుపత్రిలో చేర్చగా బలమైన గాయాలతో అక్కడ మరణించారు.

ప్రదేశ్ కాంగ్రెసులో విభేదాలు

త్వరలో సమసిపోగలవని శ్రీ గోపాలరెడ్డి ఆశాభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 21 — ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్‌లో ప్రస్తుతంవున్న మనస్పర్థలు త్వరలోనే సమసిపోగలవని తాను ఆశిస్తున్నానని కేంద్ర రేడియో సమాచారశాఖ మంత్రి డాక్టర్ బి గోపాలరెడ్డి నేడిక్కడ చెప్పారు.

కేంద్ర హోం మంత్రి రాకవల్ల ప్రదేశ్ కాంగ్రెసు విభేదాలు పరిష్కృతం కాగలవని మీరు భావిస్తున్నారా? అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ రెడ్డి సమాధాన మిస్తూ ఇది స్వల్ప విషయం కాదని, చాల కాలంగా వస్తున్న వ్యవహారమని చెప్పారు.

విలేకరి: మీరు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరుగా గాని లేదా జిల్లా రిటర్నింగ్ ఆఫీసరుగా గాని పనిచేయడానికి అంగీకరిస్తారా?

శ్రీ రెడ్డి: అయితే నేను కాలూకా రిటర్నింగ్ ఆఫీసరుగా మాత్రం ఎందుకు వుండకూడదు?

ప్రదేశ్ కాంగ్రెసులోని అధికార వర్గం వారు ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు పదవికి డాక్టర్ గోపాలరెడ్డి పేరును, జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పదవులకు ఉపమంత్రులు కర్నూల్ డి. ఎస్ రాజు అహమ్మద్ మొహియుద్దీన్, మరి కొంతమంది పార్లమెంటు సభ్యుల పేర్లను సూచించారు.

ఆంధ్ర యూనివర్శిటీ నిర్వహణ లోపాలు

ఆరోపణల దర్యాప్తుకై ప్రత్యేక కమిటీ ఏర్పాటు

విశాఖపట్నం జూలై 21—ఆంధ్రయూనివర్శిటీ నిర్వహణలో గల లోపాలను గురించి వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరిపే నిమిత్తం యూనివర్శిటీ సిండికేట్ రాష్ట్రప్రభుత్వం నూతనను పురస్కరించుకుని అయిదుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎ. ఎల్ నారాయణ అధ్యక్షతన సిండికేట్ నేడిక్కడ సమావేశమైనది.

ఈ కమిటీలో శ్రీయుతులు అబ్బాసి (రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి) వాసుదేవరావు (విద్యా శాఖ డైరెక్టర్), కర్నల్ ఎల్. ఎ. రమణమూర్తి రెవరెండ్ డి. గార్డనర్ (ఆంధ్ర లయోలా కాలేజి ప్రిన్సిపాల్), లక్కరాజు సుబ్బారావులు సభ్యులుగా వున్నారు.

రాష్ట్రంలో చేపల పంపిణీ కార్యక్రమం

మే నెలలో గణనీయమైన పురోగతిని సాధించినట్టు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 22— రాష్ట్రంలోని 40 గ్రామాలలో ఐలవర్ధకాహారం వస్తువు పథకం క్రింద చేపలను పట్టి, పంపిణీ చేసే కార్యక్రమం గత మే నెలలో గణనీయమైన పురోగతిని సాధించినదని విన్న ఇక్కడ విడుదలయిన ఒక ప్రకటన తెలియజేస్తున్నది.

తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట పంచాయతీ సమితిలోను, కర్నూలు జిల్లాలోని కోడుమూరు సమితిలోను, కడప జిల్లాలోని బోడుమామిళ్ళ సమితిలోను, వరంగల్ జిల్లాలోని మహబూబాబాద్ సమితిలోను ఈ కార్యక్రమం అమలులో వున్నది.

మే నెలలో ఈ 40 గ్రామాలలో 11250 పౌనుల మత్స్యాలను గ్రామ చెరువులో పట్టారు. వీటిలో 3370 పౌనుల చేపలను 1800 మందికి ఉచితంగా పంచిపెట్టారు.

జోర్డాన్ నుంచి కువైట్ వరకు సౌదీ అరేబియన్ ఎడారి గుండా 820 మైళ్ళ పొడవున రహదారి నిర్మించే పథకాన్ని జోర్డాన్, సౌదీ అరేబియా, కువైట్‌లు సూత్రప్రాయంగా అంగీకరించినట్టు అమ్మాన్ వార్త



ఇండియాలోని అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బౌల్స్ ఈ నెల 19 వ తేదీన రాష్ట్రపతి రాధాకృష్ణన్‌ను కలుసుకున్నప్పటి చిత్రం

"త్రిభాషా సూత్రాన్ని తగినంత హెచ్చు కాలం అమలు జరపడం అవసరం"

హైదరాబాద్‌లో దక్షిణ భారత హిందీ ప్రచార సభ రజతోత్సవాలను ప్రారంభిస్తూ రాష్ట్రపతి రాధాకృష్ణన్ సూచన

దేశ సమైక్యాన్ని విస్మరించి హిందీ వ్యతిరేకోద్యమాన్ని ప్రారంభించడం అనుచితమని కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 21—

త్రిభాషా సూత్రాన్ని తగినంత హెచ్చు కాలం వరకు అనుసరించడం అవసరమని నేడిక్కడ ఏర్పాటు చేసిన దక్షిణ భారత హిందీ ప్రచార సభ రజతోత్సవాలకు రాష్ట్రపతి రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం చేస్తూ చెప్పారు.

కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి మాట్లాడుతూ హిందీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ప్రారంభించవలదని ద్రవిడ మున్నేత్ర కజగం నాయకులకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో సమైక్యాన్ని పాదించవలసిన అవసరాన్ని గురించి తొలుత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నొక్కిచెప్పిన విషయాన్ని డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తావిస్తూ మన దేశంలో జరిగిన ప్రారంభమైన నాటి నుంచి భాషాభేదాలు ఏ విధంగా వున్నప్పటికి సమైక్యభావం సమసిపోలేదని చెప్పారు

భారతదేశం భిన్నభావాల కలయికతో రూపొందిన ఏకైకాత్మ అని ఆయన అభివర్ణించారు.

మహాభారతం, భగవద్గీత, శంకరుని బోధనలు-ఇవన్నీ దీనికి తార్కాణాలని శ్రీ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

తుదకు పాశ్చాత్య నాగరకతా ప్రభావం కూడా భారతీయ సంస్కృతిని రూపుమాపలేక పోయిందని అన్నారు.

మృత ప్రాయ మనుకుంటున్న గతించిన కాలమే నేడు సజీవ రూపాన్ని ధరించవలసి వున్నదని ఆయన ఉద్ఘాటించారు.

ఆధ్యాత్మిక చింతన సామరస్య భావాలు భారతీయ నాగరకతలో సంస్కృతిలో వున్న ప్రత్యేక లక్షణాలని గుర్తించాలన్నారు.

ఈ లక్షణాలను మనం పరిరక్షించుకుంటూ ముందుకు తీసుకొని పోవాలని చెప్పారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రసంగం

హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి ప్రసంగిస్తూ హిందీ భాషకు వ్యతిరేకంగా ద్రవిడమున్నేత్ర కజగం వారు ఎట్టి ఉద్యమాన్ని ప్రారంభించవలదని కోరారు.

ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా వివరించారు:

"హిందీకి వ్యతిరేకంగా ఆందోళన జరగడం సముచితం కాదు. అందులోను ప్రస్తుత పరిస్థితిలో ఈ తర్కతగదు ఈ తర్కవల్ల దేశంలో సమైక్యభావానికి హాని కలుగుతుంది.

"డి. ఎమ్. కె. హిందీకి వ్యతిరేకంగా ఆందోళనను ప్రారంభించాలనుకోవడం దురదృష్టకరమైన విషయం. వారు ఈ సమస్యపై పరిశీలించాలని కోరుతున్నాను. వారు హిందీభాషను ప్రేమించకపోయినప్పటికి కనీసం దేశ సమైక్య భావానికైనా ప్రాధాన్య మివ్వాలి."

పార్లమెంటు ఇటీవల ఆమోదించిన అధికార భాషాబిల్లును గురించి శ్రీ శాస్త్రి ప్రస్తావించి ఇలా అన్నారు.

"హిందీభాష క్రమేణా ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించడానికి వీలుగా ఈ బిల్లు రూపొందించబడింది. ఈ లక్ష్యం నెరవేరడానికి ఎంతోకాలం పట్టదు. అయితే దీనికై మనం తీవ్రకృషి చేయవలసివున్నది.

"ప్రస్తుతం అతి ముఖ్యమైనది దేశ సమైక్య సమస్య. అధికార భాష అనేది ఒకే భాషకి చెందిన భాషయే కానక్కరలేదు. అది మన దేశానికి చెందినదే అయి వుండాలి కాని వక్షంలో మన దేశ గౌరవానికి భంగం వాటిల్లుతుంది. ఇతరుల దృష్టిలో మన పట్ల చిన్న చూపు ఏర్పడుతుంది.

"మన రాజ్యాంగంలో కూడా అధికార భాషకు సంబంధించిన అంశం పేర్కొనబడింది.

అధికార భాష అనేదే లేకపోయిన పక్షంలో దేశం విన్నాభిన్నమై పోతుంది.

"హిందిలో తగు పరిజ్ఞానం లేదన్న కారణంగా రిక్రూట్‌మెంట్ లేదా ప్రమోషన్‌ల విషయంలో ఎవరికి చిక్కులు కల్పించడం జరుగదని హామీ ఇస్తున్నాను. అయితే కేంద్ర ప్రభుత్వం సర్వీసులలో ప్రవేశించిన వారు మాత్రం హిందీని నేర్చుకొనవలసి వుంది.

ఇందు నిమిత్తం తగిన ఏర్పాటు చేయబడుతున్నవి అప్పుడు కూడా ఉద్యోగులకు హిందీలో తగు పరిజ్ఞానం రాకపోయినప్పటికి పదవిని కాపాడడం లేదా ప్రమోషన్ విషయాలలో నిర్బంధం వుండదు. ఎట్టి అసౌకర్యాలకు లోనుకాకుండానే ప్రభుత్వోద్యోగులందరు హిందీని నేర్చుకొనవలసినదిగా కోరుతున్నాము.

"కేంద్ర హోం, న్యాయ, విద్యాశాఖల మంత్రులు సమావేశమై హిందీ భాషకు సంబంధించిన సమన్వయ సాధన కార్యక్రమాన్ని రూపొందించాలని నేను సూచించాను.

"దక్షిణాది రాష్ట్రాలలో హిందీ ప్రచారానికి నిధులను మరింతగా కేటాయించడం అవసరం. ఒరిస్సా, అస్సాంవంటి నాన్-హిందీ రాష్ట్రాలకు కూడా ఈ నిధులను తగినంతగా కేటాయించాలి."

దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఆంధ్ర శాఖ హిందీ భాషా వ్యాప్తికై అశేష కృషిచేస్తున్నదని శ్రీ లాల్ బహదూర్ ప్రశంసించారు

ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి రాధాకృష్ణన్, హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రభృతులకు స్వాగతం చెప్పారు.

సంజీవరెడ్డి స్వాగతోపన్యాసం

అంతకముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతి సభ్యులను అహ్వానిస్తూ, భాషావాదం పేట విచ్ఛిన్నకర వైఖరిని అవలంబించడము శోచనీయమని. భాష విషయంలో ఉత్తరాది మిత్రులు సహనాన్ని చూపాలని, అలాగే దక్షిణాదిలోకూడా ఇంగ్లీషు స్థానానికి ఒక భాషను గుర్తించాలని చెప్పారు.

దక్షిణ భారత హిందీ మహాసభ చేసిన గణనీయమైన సేవకు ఆయన జోహార్లను అర్పిస్తూ, హిందీ భాషను నేర్చుకొన్నవారు దేశ సమైక్యానికి దోహదకారులని అన్నారు.

దక్షిణాదిలో హిందీకి వ్యతిరేకంగా జరిగే ఆందోళన పరిమితమైనదేనని. అది విస్తృతము కాబోదని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు.

రజతోత్సవాలకు హాజరైన వారిలో రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీనగేష్, కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాలరెడ్డి ప్రభృతులు వున్నారు.

దక్షిణ భారత హిందీ ప్రచార సభ చైర్మన్ శ్రీ శ్రీనివాస అయ్యంగార్ తన స్వాగతోపన్యాసంలో ఇలా అన్నారు.

"దక్షిణ భారత హిందీ ప్రచార సభకు అధ్యక్షపదవి నిర్వహిస్తున్న హోం మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి కోహినూర్ వజ్రంవంటివారే గాక రాజా ప్రతాప్‌మల్ ఐ హెచ్ డూర్ కూడా. అటువంటి మహనీయుడు అధ్యక్షుడుగా వుండడం తన సంస్థకు గర్వకారణం.

ఈ ఉత్సవాలలో భాగంగా అఖిల భారత భాషా పదస్సు కూడా ఏర్పాటు చేయబడుతున్నది. ఈ పదస్సులో దేశంలోని 12 భాషలకు చెందిన ప్రతినిధులు ఇతర విద్యావేత్తలు హాజరవుతున్నారు.

"కవి సమ్మేళనానికి కేంద్ర మంత్రి డాక్టర్ గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తున్నారు. డాక్టర్ రెడ్డి కవి, రచయిత, కళాకారుడు, ఆత్యున్నత సంస్కారం గల మన నాయకులలో శ్రీ రెడ్డి ఒకరు. భారతీయ లలితకళలను గురించి ఆయన పూర్తిగా తెలిసినవారు. కవి సమ్మేళనానికి అట్టి మహనీయుడు అధ్యక్షత వహించడం మన అదృష్టమని భావిస్తున్నాను.

"హిందీ ప్రేమీ మండలుల మహాసభకు హైదరాబాద్‌లో ప్రముఖ నాయకులు, దక్షిణ భారత హిందీ ప్రచార సభ ఉపాధ్యక్షులు అయిన డాక్టర్ బి. రామకృష్ణారావు అధ్యక్షత వహిస్తున్నారు.

"హిందీ ప్రచారకుల సమావేశానికి, దక్షిణాదిలో హిందీభాషా ప్రచారానికి అశేష కృషి చేసిన శ్రీ మోటూరి సత్యనారాయణ అధ్యక్షత వహిస్తున్నారు. వీరు పూజ్య బాపూజీకి సన్నిహితులు కూడా."

సభ్య కార్యదర్శి శ్రీ ఎస్ బ్రహ్మయ్య, దక్షిణాదిలో హిందీ ప్రచారాన్ని గురించి, ముఖ్యంగా ఆంధ్రలో ఈ భాషావ్యాప్తిని గురించి తన నివేదికలో వివరించారు.

అదిలో ఈసంస్థ ఎన్నో చిక్కులను అధిగమించవలసివచ్చినదని కాని క్రమేణా పురోభివృద్ధి చెందుతూ వచ్చినదని ఆయన పేర్కొన్నారు.

1961 నాటికి ఈ సంస్థ నెలకొల్పి 25 సంవత్సరాలు ముగిసినప్పటికి చైనా దురాక్రమణ, ఆత్యయిక పరిస్థితుల కారణంగా రజతోత్సవాలను వాయిదావేయడం జరిగిందని శ్రీ బ్రహ్మయ్య తెలియజేశారు.

హైదరాబాద్‌లోని హిందీ ప్రచార సభ భవనాలను విస్తృతం చేయడానికి రాష్ట్రంలో రెండు లక్షల రూపాయల వితరణ సమకూరు చేయాలని ఉత్సవ నిర్వాహకులు సంకల్పించారని చెప్పారు.

హిందీ భాషాభోధనకు అనేక స్కూళ్ళు, కాలేజీలను ప్రారంభించాలని. ప్రస్తుతం పాఠ్యహిందీపుస్తకాన్ని వాటిని విస్తరింపజేయాలని ఉత్సవ నిర్వాహకులు నిశ్చయించారన్నారు

హిందీని బహుళ వ్యాప్తం చేసేనిమిత్తం 'హిందీ పరిచయ' అనే పరిచయ తెలుగు పాత్రలు గల ఒక పుస్తకాన్ని కొత్తగా ప్రవేశపెడుతున్నట్టు కార్యదర్శి తెలియజేశారు.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రసంగం

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య సభ ఆవరణలో నేటి ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ ఇతర భాషా పదాలను హిందీ భాషలో మిళితం చేసి తద్వారా దీనిని వాస్తవమైన జాతీయ భాషగా రూపొందించాలని. ఇది విదేశీ భాష అనే భావం కలుగకుండా చేయాలని హిందీప్రచార కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

ఆయన హిందీ భాషాభివృద్ధిని గురించి వివరిస్తూ ఇది ఇంగ్లీషువలె అంతర్జాతీయ భాషగా రూపొంది ఖ్యాతి గడించాలని కోరారు.

శ్రీ మోటూరి సత్యనారాయణ, స్వర్గీయ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగార్లు రాష్ట్రంలో హిందీభాషా వ్యాప్తికి చేసిన అవిరళకృషికి తన అభినందనలు తెలియజేశారు

ఆంధ్రులు హిందీని విరసిస్తారని వారు తమ మాతృభాషను అభివృద్ధి చేసుకుంటూనే సంస్కృత, ద్రావిడ భాషల అభివృద్ధికి కూడా కృషిచేసిన వారని శ్రీ బ్రహ్మయ్య పేర్కొన్నారు.

పైన తెలిపిన భాషలలోని అనేక పదాలను తెనుగు భాష లీనంచేసుకుని దేశభాషలందు తెలుగు లెస్స అన్న ఖ్యాతి నార్జించినవారు ఆంధ్రులే నని ఆయన ఉద్ఘాటించారు.

తెలుగువారు తమకు వివిధ భాషలపట్ల గల ఆదరాభిమానాలవల్ల హిందీ భాషను కూడా నేర్చుకుంటున్నారని, ఉర్దూను ప్రాంతీయ భాషగా గుర్తించి ఇతర రాష్ట్రాలవారికి మార్గదర్శకులైనారని శ్రీ బ్రహ్మయ్య వివరించారు.

శ్రీ రాజగోపాలచారి సందేశం

హైదరాబాద్, జూలై 21 — ఉత్తర భారత దేశంలో మాట్లాడే భాషను, అన్ని ప్రాంతాల వారు నేర్చుకోవలసిన అవసరాన్ని తాను తక్కువ అంచనా వేస్తున్నానని గాని, వ్యతిరేకిస్తున్నానని గాని ఎవరైనా భావించడం పొరపాటని శ్రీ సి. రాజగోపాలచారి దక్షిణ భారత హిందీ ప్రచారసభ రజతోత్సవాలకు ఒక సందేశం పంపుతూ పేర్కొన్నారు.

ఇంగ్లీషు అధికార భాషగా కొనసాగాలనే తన వాదనకు ఇది భిన్నమైనది కాదని అయన ఆ సందేశంలో వివరించారు.

స్వాతంత్ర్య సముపార్జన ఉద్యమ సమయంలో గాంధీజీగాని మరెవరుగాని పేర్కొన్న విషయాలు ప్రస్తుతం అధికార భాషసమస్యపై ప్రస్తావించడం సహజం కాదని ఆయన అన్నారు.

అత్యవసర వస్తువుల ధరల పెరుగుదల

"స్పెక్యులేషన్" ప్రధాన కారణమని మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం విశదీకరణ

కాన్పూరు జూలై 21—

నిత్యజీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడానికి "స్పెక్యులేషన్" కారణమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ తెలిపారు.

ఇలా ధరలు పెరగడానికి దారితీసే పరిస్థితులేవీ కనిపించ గత ఆరు మాసాలలో సరఫరాలేదు. ఉత్పత్తి ఖర్చులు పెరగలేదని, వ్యవసాయోత్పత్తులు దెబ్బతినలేదని ఆయన అన్నారు.

అయినా ధరలు పెరిగినవని. దీనికి కారణం మధ్య దళారీలు వ్యవసాయ పంటలను దాచిపెట్టి కరువు పరిస్థితులను కల్పించారని ధరల పెరుగుదల కోసం వారిలా చేశారని అన్నారు.

ఈ విషయాన్ని ఎవరు కాదనలేదని మంత్రి స్పష్టం చేశారు.

ఉత్తర ప్రదేశ్ వాణిజ్య మండలి 31 వ వార్షిక సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం పంటలకు ఉత్పత్తి పథకాల సమూనాను ప్రవేశపెడుతూ ధరల స్థిరీకరణకు తామురోడ్డుపై రూపొందించే నిమిత్త రాష్ట్రప్రభుత్వం అధికారులని పారిశ్రామిక రంగంవారు ప్రభుత్వ అధికార అనధికార సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో బాపట్ల వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీ బి. సాంబశివరావు మంకల్ (హైదరాబాద్ జిల్లా) సహకార వ్యవసాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సీతారామయ్య సహకార సంఘాల జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎమ్ ఎస్ హనుమంతరావు ప్రభృతులు వున్నారు

ఈ కమిటీ సభ్యులు రెండు రోజుల క్రిందట మంకల్. పోశంపల్లి గ్రామాలను సందర్శించి అక్కడి సహకార వ్యవసాయ సంఘాల పరిస్థితిని పరిశీలించారు.

వీరు సిఫార్సు చేసే సమూనా పథకాలు ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వుండగలవని తెలుస్తున్నది.

సహకార వ్యవసాయ సంఘాల ఉత్పత్తి పథకాల సమూనా

రూపొందించడానికి ప్రత్యేక సంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 21—

రాష్ట్రంలోని సహకార వ్యవసాయ సంఘాల ఉత్పత్తి పథకాల సమూనాను ప్రవేశపెడుతూ ధరల స్థిరీకరణకు తామురోడ్డుపై రూపొందించే నిమిత్త రాష్ట్రప్రభుత్వం అధికారులని పారిశ్రామిక రంగంవారు ప్రభుత్వ అధికార అనధికార సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

ఈ కమిటీలో బాపట్ల వ్యవసాయ కళాశాలలో వ్యవసాయ శాస్త్రవేత్తలు శ్రీ బి. సాంబశివరావు మంకల్ (హైదరాబాద్ జిల్లా) సహకార వ్యవసాయ సంఘం అధ్యక్షుడు శ్రీ సీతారామయ్య సహకార సంఘాల జాయింట్ డైరెక్టర్ శ్రీ ఎమ్ ఎస్ హనుమంతరావు ప్రభృతులు వున్నారు

ఈ కమిటీ సభ్యులు రెండు రోజుల క్రిందట మంకల్. పోశంపల్లి గ్రామాలను సందర్శించి అక్కడి సహకార వ్యవసాయ సంఘాల పరిస్థితిని పరిశీలించారు.

వీరు సిఫార్సు చేసే సమూనా పథకాలు ఆయా ప్రాంతాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వుండగలవని తెలుస్తున్నది.

శ్రీ సంజీవరెడ్డి

హైదరాబాద్, జూలై 22 — ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రధాని నెహ్రూతోపాటు శ్రీశైలం, పోరంపాడు పాలెక్టు స్థలాలను సందర్శించి వాటి శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొంటారు. జూలై 23 వ తేదీన ఉదయం 10-30 గంటలకు ప్రధానితోపాటు ఆయన కర్నూలు బయల్దేరి వెళతారు.

తెరళ రాష్ట్రంలో బస్సు ఛార్జీలను హెచ్చించినందుకు నిరసన తెలియజేస్తూ ఆగస్టు 9 వ తేదీన ప్రభుత్వ కి మెమొరాండం అందజేయడానికి ప్రజాసోషలిస్టు పార్టీ నిశ్చయించినట్టు తిరువేంద్రం వార్త.

సిద్ధాంత విభేదాలపై చైనా-రష్యా చర్చలు

కొంతకాలం తర్వాత కొనసాగించడానికి ఉభయప్రతినిధి వర్గాలు అంగీకరించినట్టు

పెకింగ్, జూలై 21—

తమ ఉభయ దేశాల మధ్య ఏర్పడిన సిద్ధాంత విభేదాలపై చర్చలను మరి కొన్నాళ్ళ తర్వాత తిరిగి కొనసాగించాలని చైనా, రష్యా ప్రతినిధి వర్గాలు అంగీకరించినట్టు చైనా వార్తా సంస్థ వెల్లడించిన ఒక ప్రకటన తెలుపుతున్నది.

కొన్నాళ్ళ విరామం తర్వాత తిరిగి చర్చలు కొనసాగించాలని చైనా ప్రతిపాదించినదని ఈ ప్రకటన పేర్కొన్నది

తిరిగి ఈ చర్చలు ఎప్పుడు ఎక్కడ జరగాలన్న విషయాన్ని ఉభయ దేశాల కేంద్ర కమ్యూనిస్టు పార్టీలు సంప్రతించి నిర్ణయించగలవని కూడా ఇది తెలిపింది.

మాస్కోలో చర్చలు నిన్న ముగిసినవి. చైనీస్ ప్రతినిధి వర్గంలోని అరుగురు సభ్యులు నేడిక్కడికి తిరిగి వచ్చారు.

పెకింగ్ ప్రతినిధి వర్గానికి మావో స్వాగతం

మాస్కో, జూలై 22 — మాస్కోలో సిద్ధాంత చర్చలు ముగించి పెకింగ్ తిరిగి వచ్చిన చైనా ప్రతినిధి వర్గానికి చైర్మన్ మావోయాంగ్ స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మన స్వాగత మిచ్చినట్టు "టాస్" ప్రకటించింది.

బోనస్ కమిషన్ నివేదిక

రెండు నెలలలో ప్రకటించబడగలదట

హైదరాబాద్, జూలై 22— బోనస్ కమిషన్ నివేదిక రెండు నెలలలో ప్రకటించడం జరుగుతుందని జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. వావదా నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ వెల్లడించారు.

శ్రీ వావదా బోనస్ కమిషన్ సభ్యులు.

బోనస్ కమిషన్ పని పూర్తి అయినదని, ఈ కమిషన్ రూపొందించే పథకం పారిశ్రామిక శాంతికి దోహదకరం కాగలదని ఆశిస్తున్నానని అయన అన్నారు.

పెత్తందారు

"నష్టపరిహారం"



పెనుశిల దేవాలయ పునరుద్ధరణ

దేవాదాయ శాఖవారిచే పథకం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు జూలై 22—రాపూరు తాలూకాలోని శ్రీ పెనుశిల నృసింహస్వామి వారి దేవాలయ పునరుద్ధరణకు ఒక పథకం రూపొందినది. ఇది ఆంధ్ర వడేశలోని పురాతన దేవాలయాలలో ఒకటి. హిందూ దేవాదాయ, ధర్మాదాయాల డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప సుప్రసిద్ధ శిల్పులు శ్రీ ఎస్. ఎం. గజపతి శ్రీ ముత్తయ్యగారలతో కలసి 17 వ తేదీన ఆ దేవాలయాన్ని శ. పి. చేశారు.

దేవాలయ రమణీయమైన 3600 అడుగుల ఎత్తున పున్న పర్వతాగ్రంపైన వున్నది. అడవుల మధ్యలోవున్న ఈ దేవాలయ శిఖరంపైన జ గే(బహోత్సవ)వా కి మాత్రమే నెల్లూరు కరవు జిల్లాలం యాత్రికులు వస్తారు. మూడువైపుల ఎత్తైన శ్రేణులు. దట్టమైన అడవులు అడవి జంతువుల భీకరమూలంగా ఈ దేవాలయ సందర్శన యాత్రికులకు సుగమంగా లేదు.

కల్యాణమహర్షితపోవన ప్రాంతం ఇదేనని ఈ దేవాలయ స్థలపురాణం సూచిస్తున్నది. దీనికి సమీపం. దక్షిణం వైపున పర్వత వంకలు మధ్య పాపనాశిని అనుహర్షి పేట వ్యవసాయం ఇడుతున్నది. కడప్పేట అని వ్రస్తుతం వ్యవహరింపబడుతున్న ఆ నగరి "కల్యాణేశ" అనే పేరుతూడా కలదు. ఆ నది ఛాపూరు, గూడూరు నెల్లూరు తాలూకాలమీదుగా ప్రవహించి కృష్ణపట్నం వద్ద బంగాళాతంలో కలుస్తున్నది.

సుమారు 670 మీ ల్ల కితం గర్భాలయ నిర్మాణానికి ప్రయత్నించినట్లు శిలాస్తంభాలు వేడుకని శిలాపట్టలో వున్నది. వాస్తవ ఉత్సవాలకి ఇక్కడ మంది యాత్రికులు హాజరవుతున్నప్పటికి వారి సౌకర్యార్థం ప్రత్యేకించిన ఎట్టి ఏర్పాటులు గైకొనకపోవడం అత్యంత శోచనీయం వున్నది. అక్కడ వర్షాలు, వడగళ్ళ ఉధృతులు వహకారులతో ప్రజలకు ఏర్పాటు సమకూరుతున్నాయి అయితే అవి ఏ విధంగానూ సరిపోవడం లేదు. బహోత్సవ సమయ లో మంచి నీటి ఎద్దడి ఎక్కువగా వుంటున్నది.

నెల్లూరులోని దేవాలయ, ధర్మాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. నరసింగోపాలరెడ్డి రెడ్డి క్రితం ఈ దేవాలయ పరిధిలో ఎత్తిపిలాయి దేవాలయ పునరుద్ధరణకు పథకం రూపొందించాలని వారి ఉత్సవం సందర్భంలో యాత్రికులకు సౌకర్యాలు కల్పించాలని నిర్ణయించారు 50 వేల రూపాయల విధానం వేకరించడానికి విజ్ఞప్తి రాశారు 12 వేల రూపాయల వ్యయంతో ఆ ఏడు నిర్మించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప 17 వ తేదీ గంధవరం ఉదయ కాళేశ్వరస్వామి దేవాలయాలకు శ్రీకారం చుట్టి ప్రారంభోత్సవం చేశారు. 30 వేల రూపాయల వ్యయంతో మంచినీటి వసతి పథకం చేపట్టబడింది.

ఇంజినీరు మంత్రి శ్రీ ఎస్. సుబ్బారెడ్డి ఇటీవల ఈ దేవాలయాన్ని సందర్శించి, దాని శతోధికంగా అభివృద్ధి పరచవలసిన అవసరం వుందని అభిప్రాయపడ్డారు గర్భాలయం ప్రాకారం, మంటపాలు, గోపురాల నిర్మాణానికి అయిదు లక్షల రూపాయలు అవుతుందని అంచనా ఈ పని కార్యానికి తన పూర్తి సహకారాన్ని అందిస్తానని మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వాగ్దానం ఇచ్చారు దాంతో దేవాదాయ శాఖవారు గర్భాలయం, మహా మంటపం, ప్రాకారం నిర్మాణానికి మూడు లక్షల రూపాయల వ్యయంతో ఒక పథకం రూపొందించారు గోపురం లక్ష్మీ దేవాలయాల నిర్మాణానికి లక్ష రూపాయలు. విశ్రాంతి, వసతి గృహాలకు రెండు లక్షల రూపాయలు అవుతుంది పథకం రూపొందించడానికి గమ్ శ్రీయుతులు కె. రామకృష్ణప్ప డి. వద్ద గోపాలరెడ్డి శిల్పులు ఎస్. ఎం. గజపతి ముత్తయ్య ప్రభృతులు దేవాలయాన్ని సందర్శించారు

డిప్యూటి కమిషనర్ శ్రీ కె. రామకృష్ణప్ప 18 వ తేదీ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ శిథిల వారిచే పునరుద్ధరింపబడకుండా తప్పుకోబడిన దేవాలయాలలో ఇది మూడవది చెప్పారు. భద్రాచలం, శ్రీశైలం దేవాలయాల పునరుద్ధరణ దేవాదాయ శాఖ చేపట్టింది ప్రజా సహకారం ఎక్కువ అవసరమని ఆయన అన్నారు ఈ పథకాన్ని మూడు దశలుగా చేపట్టి వత్సరాలు ఆయన వివరించారు ఈ కార్యక్రమ నిర్వహణకు శ్రీ ఎస్. ఎం. ముత్తయ్య అధ్యక్షత వహిస్తారు. పునరుద్ధరణ పనులు నిర్వహించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక ఉప్పతాదికారి సమాన్ని నియమిస్తుందని ఆయన చెప్పారు.

భద్రాచలం, శ్రీశైలం దేవాలయాల పునరుద్ధరణ కృషికి గురించి శ్రీ గజపతి శ్రీ ముత్తయ్య పత్రికా విలేకరులకు వివరించారు.

స్వామి శివానంద సంతాప సభ

భీమవరం జూలై 22— దివ్యజీవన సమాజ స్థాపకులు తత్వవేత్త స్వామి శివానంద మరణానికి సంతాపం ప్రకటిస్తూ ఇటీవల వరదమాంబా పరిషత్తులయంలో శ్రీ కాకి మల్లి జగన్నాథ స్వామి అధ్యక్షతన సభ జరిగింది. సంతాప సూచకంగా సభలో అందరు నిశ్శబ్ద మౌనం పాటించబడింది.

మేలిరకం విత్తనాల ఉత్పత్తికి ప్రోత్సాహం

పైలట్ పథకానికి దేవరకొండ సవి తిని ఎన్నిక చేసినట్టు నల్గొండ కలెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" పత్రికిది) నల్గొండ, జూలై 22—మేలిరకం విత్తనాల ఉత్పత్తికి ఉద్దేశించిన పైలట్ పథకాన్ని అమలు జరపడానికి దేవరకొండ పంచాయతీ సమితిని ఎన్నిక చేసినట్టు నల్గొండ జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ ఇక్కడ ప్రకటించారు.

నల్గొండ జిల్లా పరిషత్ వ్యవసాయ స్థాయీ సంఘానికి అయిన అధ్యక్షత వహిస్తూ ఈ పథకం కింద ఎన్నిక చేసిన కొంత మంది రైతులకు, ఇతర వ్యవసాయదారులకు వరిజినీకై మేలిరకం విత్తనాలు ఉత్పత్తి చేయడానికి ఆర్థిక సహాయం అందజేయబడగలదని చెప్పారు

అధికారోత్పత్తికి వ్యవసాయక ఎరువుల వాడకం అవసరతను గురించి గ్రామీణులకు వివరించాలని ఆయన చెప్పారు.

ఎరువుల వరిజినీకై నల్గొండ జిల్లాకు 1963-64 సంవత్సరానికి 4.9 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడిందని ఆయన తెలిపారు.

ఈ జిల్లాలోని వివిధ గిడ్డంగులలో అయిదు వేల టన్నుల ఎరువులు నిల్వచేయబడినట్టు జిల్లా కలెక్టర్ చెప్పారు.

జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ జనార్దనరావు మాట్లాడుతూ, బరీప్ ఆహారోత్పత్తి ఉద్యమం కింద వ్యక్తిగత హామీలపై రైతులకు ఋణసౌకర్యాలు కలిగించడం జరుగుతుందని, దాని కై ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిందని చెప్పారు

ప్రజాపరిషత్ పథకాలను గురించి జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ నాగార్జున సాగర్, నాగార్జునసాగర్, కనగల్, బొకేపల్లి, కనగల్ రావులపల్లి గ్రామాలలో పశువైద్యశాలలు నెలకొల్పబడినవని తెలిపారు.

గ్రామీణ నిధుల దీర్కరణ పథకం కింద 1962 జూన్ నెలాఖరుకు నల్గొండ జిల్లాలో 83 గ్రామాలు విద్యుత్ శక్తి సరఫరా చేయబడినదని ఆయన చెప్పారు

కోదాడలో బ్లాకు సమాచార కేంద్రం ప్రారంభోత్సవం

నల్గొండ జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ కోదాడలో బ్లాకు సమాచార కేంద్రం ప్రారంభోత్సవం చేశారు.

కోదాడ పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ ఎం. నాగేశ్వరరావు అతిథులకు స్వాగతం చెప్పారు

ఈ బ్లాకులో ప్రజాపరిషత్ పథకాలకింద సాధించిన విజయాలను గురించి వివరించే పటాలు, ఫొటోలను ఈ సందర్భంలో ప్రదర్శించారు.

ఈ జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ నేడు కోదాడ మార్కెట్ యార్డులో ప్రారంభించిన కేంద్ర ప్రభుత్వం నమూనా పెట్టుబడులు సేకరించే కేంద్రం ప్రభుత్వం పథకం నేటితో ప్రారంభించబడగలదని దీని కి తగు సమర్థన లభించగలదని జిల్లాలోని అధికారులంతా తోడ్పడాలని జిల్లా కలెక్టర్ చేశారు

రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకంకింద 11 కోట్ల రూపాయల మేరకు ఋణాలు సేకరించవలసి వస్తుందని ఈ ఋణాలు దేశరక్షణ కృషికి అభివృద్ధికార్యక్రమాలకు తోడ్పడగలవని, గ్రామీణులకు అధికారులు వివరించాలని ఆయన చెప్పారు

శ్రీ కంతేటి నరసింహారాజు

రాజోలు జూలై 22—అంతర్వేదిపాలెం సాధ్యులు సమాజ ప్రజా సేవకులు కంతేటి నరసి హారాజు (దత్తుడు)తమ 16 వ ఏట ఈనెల 11వ తేదీన యల్లపరంలో స్వర్గస్థులైనారు రాజోలు తాలూకాలోని పెక్కు ప్రజాహిత సంస్థలలో వారికి సంబంధముండేది. వీరి ప్రజాసేవకుగాను ఎంతో అండగా వుండేవారు

కేంద్ర మంత్రిగారి శ్రీ కె. ఎల్. రావు నివాసానికం

పలువురి హర్షం

హైదరాబాద్, జూలై 22— కేంద్ర నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖ మంత్రిగా డాక్టర్ కె. ఎల్. రావును నియమించడం దుకు ఆంధ్రప్రదేశ్ సమాచార సంబంధ సమితి అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు శ్రీనివాసరావు, ఇక్కడొక ప్రకటనలో తమ హర్షాన్ని తెలియజేశారు.

డాక్టర్ కె. ఎల్. రావు, ఒక్క ఆంధ్రకే కాక, మొత్తం దేశం అభివృద్ధికి కృషి చేయగలరని ఆశిస్తున్నానని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు

కొల్లేటి రైతు రక్షణ సంఘం వారి అభినందన

గుడివాడ జూలై 22— డాక్టర్ కె. ఎల్. రావును కేంద్ర నీటి పారుదల, విద్యుత్శక్తి శాఖ మంత్రిగా నియమించడం వల్ల కొల్లేటి రైతు రక్షణ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు యలమంచిలి భాస్కరరావు, తమ్మినేని విశ్వేశ్వరరావు తమ హర్షాన్ని వెలిబుచ్చుతూ, కొల్లేటి సమస్యపై వివరణ పత్రికాన్ని అందజేసినట్లు డాక్టర్ కె. ఎల్. రావు తోడ్పాటు లభించగలదని ఆశిస్తున్నామని అన్నారు

శ్రీ టి. అమృతరావు ప్రకటన

గుంటూరు జూలై 22— కేంద్ర మంత్రిగా డాక్టర్ కె. ఎల్. రావును నియమించడం ప్రధాని నెహ్రూ దూర దృష్టికి నిదర్శనమని, ప్రాంతీయ దృష్టితో కాక ఆయన పతిభా విశేషాలను దృష్ట్యా నియమించడం జరిగినదని, గాంధీ మిషన్ అధ్యక్షులు శ్రీ టి. అమృతరావు ప్రకటనలో పేర్కొన్నారు డాక్టర్ కె. ఎల్. రావుకు అయన తన సహకారాలను అందజేశారు.

వాడరేవు అభివృద్ధి

కేంద్రం తన శాయశక్తులా సహాయం చేయగలదని మంత్రి రాజబహదూర్ హామీ

హైదరాబాద్, జూలై 22— గుంటూరు జిల్లాలోని వాడరేవు వద్ద రేవు అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తన శాయశక్తులా సహాయం చేయగలదని కేంద్ర నౌకావాణిజ్యశాఖామంత్రి శ్రీ రాజ్‌బహదూర్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్‌తో తర్వాత జరిపిన సంభాషణలో శ్రీ రాజ్‌బహదూర్ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని తెలియజేశారు

కేంద్రరాష్ట్ర కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ అభివృద్ధి వ్యవహారాల డైరెక్టర్, రాష్ట్రరేవు అధికారి, పి. రబ్బు, డి. కార్యదర్శులతో మంత్రులు చర్చలలో పాల్గొన్నారు

కాకినాడ, బందరు, కృష్ణపట్నం రేవుల అభివృద్ధి కార్యక్రమం పురోగతిని కేంద్రం చేసే విషయాన్ని గురించి కూడా వారు చర్చించారు.

వరుసగా అయిదేండ్లు పనిచేసిన సిబ్బంది

బదిలీ చేయడానికి నెల్లూరు మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జూలై 22 — అయిదేండ్లు ఒకే చోట పనిచేసిన సిబ్బందిని బదిలీ చేయాలని స్థానిక మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ సమావేశం 18 వ తేదీన దాని చైర్మన్ నివాసంలో జరిగింది. కాంగ్రెస్‌పార్టీ ఏక గీరంగా చేసిన ఈ నిర్ణయాన్ని, ము నిసిపాలిటీలో పని చేస్తున్న ఉపాధ్యాయుల, కార్యాలయ సిబ్బంది కొరకు 80 శాతం మంది బదిలీ అయి పరిస్థితి ఏర్పడింది.

14 మంది కాంగ్రెస్ సభ్యుల ఆధ్వర్యంలో ఈ అత్యవసర సమావేశం జరిగింది. వచ్చే డిసెంబరు 30 తేదీన

గ్రామ సేవకుల ఇబ్బందులు

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్ జులై 22 — ఆంధ్రప్రదేశ్ గ్రామసేవకులు గ్రామ సేవకుల సంఘం కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

కార్యవర్గ సభ్యులు మొత్తం 29 మందికి 11 మంది సమావేశానికి హాజరైనారు

గ్రామ పంచాయతీ కార్యకలాపాలను పంచాయతీరాజ్ విస్తరణ కృషిలో సమర్థవంతంగా పనిచేస్తున్న గ్రామసేవకులు. గ్రామసేవకుల మొరపెట్టుకోవటాలు అనేక యిబ్బందులను గురించి సమావేశంలో చర్చించారు

పేద తరగతి వారు కార్యదర్శి శ్రీ బి శేషయ్యగారు నాయకత్వాన ఒక ప్రతినిధి వర్గం పంచాయతీరాజ్, ప్రణాళిక శాఖ మంత్రి డాక్టర్ ఎం చెన్నారెడ్డిని కలుసుకున్నారు.

గ్రామాభివృద్ధి సాధన కృషికి మూలవిరాట్టులైన గ్రామసేవకులు. సేవికలు తరతరాల నిర్లక్ష్యానికి, పనివారంతో పరిస్థితులను గమనించి పాటుపడాలని మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రతినిధివర్గంతో చెప్పారు

త్వరలోనే వారి ఉద్యోగ పరిస్థితులు ప్రమోషన్ల విషయంలో తప్పక శ్రద్ధ వహించి తగిన తర్యలు తీసుకోగలనని ఆయన హామీ ఇచ్చారు

మంత్రి ఇచ్చిన గోష్ఠిగా జరిపిన సమావేశం దాదాపు ఒక గంటపాటు జరిగింది.

భారత జాతీయ గ్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ వచ్చే సమావేశం అక్టోబర్ రెండవ వారంలో పోర్బందర్‌లో జరుగుతుందని రాజకోట వార్త

కాశ్మీర్ లోయలో వడగళ్ల వానవల్ల 50 మంది మృతి

శ్రీనగర్, జులై 22—

పహల్‌గామ్‌లో మొన్న వడగళ్ళవాన పలితంగా సుమారు 50 మంది మరణించి వుండవచ్చునని విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

మరణించిన వారిలో అనంతనాగ్‌కు చెందిన ఆరుగురు కళాశాల విద్యార్థులు, ఇటీవలనే శాసనమండలి సభ్యుడుగా ఎన్నికైన శ్రీ ఘులాం మహమ్మద్ సలార్ కుటుంబం అంతా ఆయన కుమారుడు, కోడలు, పలుగురు పిల్లలు, పనివాడు కూడా మరణించారు

మరణించిన వారిలో అయిదుగురు టూరిస్టులు కూడా వున్నారట

పహల్‌గామ్‌లో "క్యాంపు" కోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఎన్ సి సి కేడెట్లు క్షేమంగా వున్నారని అధికారవర్గాలవారు తెలియజేశారు

పహల్‌గాం కొండ తరియల నుంచి అఖండ నీటి ప్రవాహంలో పూరిఇండ్లు, హోటళ్ళు తుడిచిపెట్టుకొని పోవడంతోపాటు ఈ ప్రవాహంలో కనీసం 200 మంది పరుగు కొట్టుకొని పోయి వుండవచ్చునని ధ్రువీకరించబడని వార్తల వల్ల తెలుస్తున్నది.

నిన్న సాయంకాలం మూడు గంటలకు అయిదు మృత దేహాలు మాత్రం దొరికినవి

ఈ వడగళ్ళ వాన వల్ల పహల్‌గాం వద్ద టుల్యోన్ వరసు ఉప్పొంగి 20 మిషాలలో నీటి ప్రవాహం పహల్‌గాం గుండా లిద్దర్ నదిలో కలసినట్టు విశ్వసింపబడుతున్నది.

పోలీసులు సైకలు వెదనే సహాయ కార్యక్రమాలు ప్రారంభించారు

శ్రీనగర్-పహల్‌గాం రోడ్డుకు వంద అడుగుల మేరకు గండి పడగా సైనికులు దానిని పూడ్చివేశారు

ఈ సంఘటనలో పెద్ద భవనములు కొన్ని కూలిపోవడంతోపాటు పహల్‌గాంలో పెలిపోను ఎక్స్‌ప్రెస్ కూడా కొంత వరకు దెబ్బతిన్నది

న్యూఢిల్లీలో వున్న కశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ ఘులాం మహమ్మద్ నిన్న పహల్‌గాం బయలుదేరి వెళ్ళారు.

పహల్‌గాంలో విశ్రాంతి తీసుకొంటున్న రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి పి ధర్ శ్రీనగర్‌లోని సైనికాధికారులు ఇతర ప్రభుత్వోద్యోగులతో సంప్రతించి సహాయ కార్యక్రమాలను ఏర్పాట్లు చేశారు.

నిన్న రాత్రి రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జి డి, సాధిక్ రెవిన్యూమంత్రి శ్రీ కాశీమ్ కూడా ఇక్కడకువచ్చి సహాయ కార్యక్రమాలు నిర్వహించారు

రాష్ట్రపతి సంతాప సందేశం

హైదరాబాద్, జులై 22—రాష్ట్రపతి రాధాకృష్ణన్ కాశ్మీర్ ప్రధాని బక్షీ ఘులాం మహమ్మద్‌కు సందేశం పంపుతూ శనివారం నాడు పహల్‌గాంలో వర్షాల భీభత్సంవల్ల ఎక్కువ ప్రాణ నష్టం సంభవించడంవల్ల తన తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

"పహల్‌గాంలో వరదల పరిణామం అధికంగా ప్రాణనష్టం సంభవించినదని విని నేను చాల విచారించాను" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

వరద బాధితులు, ఈ సంఘటనలో ఆస్తులు కోల్పోయినవారి బంధువులకు తన 42 లక్షలు, జమ్ము, కాశ్మీర్-14 99లక్షలు, గడపానుభూతి వ్యక్తం చేయాలని. తగిన కేంద్ర-38 50 లక్షలు, మధ్యప్రదేశ్- 65 80 సహాయ కార్యక్రమాలు తీసుకొనబడినవని లక్షలు, మద్రాసు-145 లక్షలు, మహారాష్ట్ర తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు. 215 75 లక్షలు, మైసూరు- 80 లక్షలు ఒరిస్సా-60 లక్షలు, పంజాబు- ఒక కోటి

గండకీ నది వరదలు

గండకీనది నీటి మట్టం పెరిగిందని, ముజఫర్‌పూర్ జిల్లాలోని హాజిపూర్ సబ్‌డివిజన్‌లో వివిధ గ్రామాలలో నీటి ప్రవాహానికి భూమి కోత సంభవించినదని ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

కరజాదిక్ గ్రామంలో వంద కుటుంబాలు నివసించే గృహాలు భూమి కోతవల్ల కూలిపోతే ప్రమాదం ఏర్పడింది.



కేంద్ర సీటిపారదల, విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్‌మంత్రిగా డాక్టర్ కె ఎల్ రావు ఈ నెల 19 వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణస్వీకారం చేసినప్పుడు తీసిన ఫొటో. ఎడమనుంచి డాక్టర్ కె ఎల్ రావు, రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ, హోంమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి

ఆంధ్రలో గృహనిర్మాణ కార్యక్రమాల అమలు

కేంద్రంచే 76 లక్షల రూపాయల మంజూరు

న్యూఢిల్లీ, జులై 22—

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మాణ కార్యకలాపాలకు కేంద్రం 76 లక్షల రూపాయలు కేటాయించింది.

గృహ నిర్మాణ కార్యక్రమాలను అమలు జరపడానికి మొత్తం 12 64 కోట్ల రూపాయలను ఈ సంవత్సరంలో అందజేయడానికి జీవిత భీమా సంస్థ అంగీకరించింది.

ఈ మొత్తం నుంచి కేంద్రగృహనిర్మాణ, పునరావాస మంత్రిత్వశాఖ వివిధ రాష్ట్రాలకు కలిపి మొత్తం 12.36 కోట్ల రూపాయలు కేటాయించింది.

ఈ సొమ్ము వివిధ రాష్ట్రాలకు కింది విధంగా కేటాయించబడింది

ఆంధ్రప్రదేశ్-76 లక్షలు. అస్సాం-22 లక్షలు. బీహార్-87.25 లక్షలు. గుజరాత్-42 లక్షలు. జమ్ము, కాశ్మీర్-14 99లక్షలు, కేరళ-38 50 లక్షలు, మధ్యప్రదేశ్- 65 80 లక్షలు, మద్రాసు-145 లక్షలు, మహారాష్ట్ర 215 75 లక్షలు, మైసూరు- 80 లక్షలు ఒరిస్సా-60 లక్షలు, పంజాబు- ఒక కోటి రూపాయలు. రాజస్థాన్-53 75 లక్షలు. ఉత్తరప్రదేశ్-135 లక్షలు, పశ్చిమబెంగాల్ ఒక కోటి రూపాయలు.

సుచిత్రా సేన్

మాస్కో చలనచిత్రోత్సవాలలో ఉత్తమ నటిగా ఎన్నిక

మాస్కో, జులై 22—మాస్కోలో జరుగుతున్న మూడవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శించిన బెంగాలీ చిత్రం "వివాహబంధం" లో తక్కటి నటనను చూపినందుకు ప్రముఖ బెంగాలీ నటి సుచిత్రా సేన్‌ను నిన్న రాత్రి ఉత్తమ నటిగా ఎన్నిక చేశారు.

ప్రధాన మంత్రికి సన్మాన పత్రం

సమర్పించడానికి కర్నూలు జిల్లా కాంగ్రెస్ తీర్మానం

కర్నూలు, జులై 22—కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 18 వ తేదీన ఇక్కడ శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య (ఎం. ఎల్. సి.) అధ్యక్షతన జరిగింది.

ఇక్కడ 25 వ తేదీన జరిగే బహిరంగ సభలో ప్రధాని నెహ్రూకు సన్మాన పత్రం సమర్పించడానికి తీర్మానించారు.

ప్రధాన మంత్రికి అఖండ స్వాగతమిచ్చి, మహాసభకు జయప్రదం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రావి, బియాస్ నదులకు వరదలు

అమృతసర్, జులై 22—రావి బియాస్ నదుల పరివాహక ప్రాంతాలలో కురిసిన భారీ వర్షాల ఫలితంగా రెండు నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

రావి నదికి వరదల కారణంగా నిన్నటి నుంచి ఎనిమిదిరోజు కాలువను మూసివేశారు.

పంజాబ్ ఎం. ఎల్. ఎ పై జరిగిన దౌర్జన్యం

న్యాయంగా విచారణ సాగడానికి కైరాన్ రాజీనామా చేయాలని సచార్ సూచన

న్యూఢిల్లీ, జులై 22—

పార్లమెంటు సభ్యుడు శ్రీ రామ్‌పియారాపై ఇటీవల జరిగిన దౌర్జన్యాన్ని గురించి స్వేచ్ఛగా నిష్పాక్షికంగా దర్యాప్తు జరగడానికి వీలుగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ తన పదవికి రాజీనామా యివ్వాలని పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్ సచార్ ఒక లేఖను వ్రాశారు.

శ్రీ రామ్ పియారాపై జరిగిన దౌర్జన్యాన్ని అందరూ ఖండించవలసి వున్నదని శ్రీ కైరాన్‌ను విమర్శించే వారిలో ముఖ్యుడయిన వ్యక్తిపై జరిగిన ఈ అత్యాచారానికి కారణాలను తెలిసికొనాలని ప్రజలు వాంఛిస్తున్నారని శ్రీ సచార్ కైరాన్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు

ఆయన ఇంకా ఇలా వ్రాశారు

"శ్రీ పియారాకు మీకు సంబంధాలు చెడిపోయిన తరుణంలో ఈ సంఘటన జరిగినందువల్ల అనేక అనుమానాలకు దారితీయడానికి అవకాశం వున్నది దీనిని వివరించని పక్షంలో మీకే హాని కలిగివచ్చును

"మీ పరిపాలనలో మీ వ్యతిరేకులకు తగిన శాస్తి చేయడానికి లేదా వారిని అణచివేయడానికి అవకాశమున్నదని కొంతమంది వ్యక్తులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది

"శ్రీరామ్ పియారాపై దౌర్జన్యం జరిగిన సంఘటనకు సంబంధించిన సమస్యలు అనేక పరిణామాలకు దారితీసే అవకాశం వున్నందువల్ల మీ గౌరవాన్ని కాపాడుకొనడానికి తగు చర్య తీసికొనవలసి వుంది

"అయితే మీకు పదవిలో వుండగానే ఈ సంఘటనపై దర్యాప్తు జరపడంవల్ల ప్రజలకు సంతృప్తి లభించదనే విషయాన్ని మీరు అంగీకరించగలరని భావిస్తున్నాను.

"అందువల్ల ఈ అత్యాచారాన్ని గురించి స్వేచ్ఛాయుతమైన, నిష్పాక్షికమైన దర్యాప్తు జరగడానికి వీలయిన పరిస్థితులను కల్పించవలసిందిగా మీకు సలహా యిస్తున్నాను మీరు నా సలహాను ఆమోదించినట్లయితే ముఖ్యమంత్రి పదవికి మీరు రాజీనామా యివ్వాలి. అంతేకాకుండా కాంగ్రెస్‌పార్టీలో మరెవరూకూడా రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని స్వీకరించ కూడదు ప్రతిపక్షవాదు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే స్థితిలో లేనందువల్ల రాష్ట్రపతి పాలన ఏర్పడుతుంది

"అలాటి సమయంలో దర్యాప్తు జరగడం వల్ల మీ గౌరవానికి ఎటువంటి భంగం కలుగదు దర్యాప్తు ముగిసిన తర్వాత తిరిగి మీరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవచ్చును

"ఈ లోపుగా మీలో ఎలాటి దుర్బలత్వం కన్పించినా రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీకి హాని కలిగించే పరిణామాలు సంభవించవచ్చును"

నిర్బంధ పొదుపు పథకం అమలు

కేంద్ర ప్రభుత్వోద్యోగుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ జులై 22— సాలుకు ఆరువేల రూపాయల వరకు జీతాన్ని పొందే ఉద్యోగులకు నిర్బంధ పొదుపు పథకాన్ని వర్తింప చేయవాదని కోరుతూ కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గం నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించింది

కరువు భత్యం ఎంత మేరకు హెచ్చింపబడినప్పటికీ సమస్యను నిర్ణయించడానికి వారి వ్యక్తిగత నియమించాలని కూడా ఈ సమావేశం అభ్యర్థించింది.

నిర్బంధ పొదుపు పథకం వల్ల కరువు తెలపడానికి ఆగస్టు 8 వ తేదీన దేశవ్యాప్త సభలు జరపాలని అనుబంధ సంస్థలైన యూనియన్లను ఆదేశిస్తూ కార్యవర్గం మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

కేంద్రీకరించిన మాల పద్ధతిలో సంప్రతింపులు యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరుగుతున్నందుకు ఈ కార్యవర్గం మరొక తీర్మానంలో తమ తీవ్ర అసంతృప్తి వ్యక్తపరచారు





నిర్బంధ డిపాజిట్ (ఉద్యోగుల) పథకం 1963

ముఖ్యమైన మార్పులు

సాలీనా రూ. 1,500 కాని, అంతకంటె ఎక్కువ గాని జీతము తీసుకొంటూ, అదాయపు పన్ను కట్టనవసరములేనివారై, 1963 జూలై 1 వ తేదీ నాటికి ఒకే యజమానిక్రింద 240 రోజులు నిరంతరాయమైన సేవ పూర్తి చేసిన ఉద్యోగులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. 1963 జూలై 1 వ తేదీనాడు సర్వీసులో లేనటువంటి ఉద్యోగుల విషయములో ఆ విధముగా సర్వీసు పూర్తి అయిన తేదీనుండి ఈ పథకం వర్తింప జేయబడాలి.

"నిరంతరాయమైన సేవ" అనగా మధ్యలో ఆగిపోనటువంటి సేవ అని అర్థము-కాని, అనారోగ్యము, అనుమతింపబడిన సెలవు, తట్టుకోలేనట్టి సమ్మె, స్వచ్ఛందము కాని నిరుద్యోగము కూడా నిరంతరాయమైన సేవక్రిందికే వస్తాయి.

"జీతము" అనగా బేసిక్ వేతనము లేక జీతము, కరువు భత్యము, వేతనము లేక జీతముతో సెలవు, ఆహారపు కన్సెషన్‌తో సమానమైన సొమ్ము మరియు రిటెయినింగ్ అలవెన్సు చేరి వుంటాయి కాని, ఇంటి అద్దె అలవెన్సు, మారుతూ వుండే ఓవర్ టైమ్ అలవెన్సు బోనసులు, కమిషన్లు, బహుమతులు మొదలైనవి చేరి వుండవు.

యజమాని తన క్రింద పనిచేసే ఉద్యోగి కిచ్చే జీతం ఏ నెలలోనైనా రూ. 125 కి గాని, అంతకు మించికాని వుంటే అతడు నిర్బంధ డిపాజిట్‌ను వసూలు చేయవచ్చును. ఏడాదిలో మొత్తం ముట్టిన జీతం రూ. 1,500 కి తక్కువ అయినట్లయితే ఆ సంవత్సరములో వసూలు చేసిన డిపాజిట్లను, ఆ సంవత్సరము పూర్తి అయిన తరువాత, వడ్డీతో సహా తిరిగి ఇచ్చివేస్తాడు.

జీతములో 11% మినహాయింపు పరిమితిని అతడ్డాలో పెట్టడానికి ఆహారపు కన్సెషన్‌తో సమానమైన సొమ్మును, కరువు భత్యమును జీవన వ్యయ సూచిక ప్రకారము నిర్ణయించవలసివచ్చినప్పుడు వాటిని తాత్కాలికముగా గడచిన ఆర్థిక సంవత్సరములో లభించిన మొత్తముతో కాని ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో లభించే మొత్తముతో కాని సరిపోల్చి నిర్ణయించవలసి వుంటుంది.

మొదటి 9 నెలలలోను వాస్తవముగా చెల్లించిన మొత్తము, ఆఖరి మూడు నెలలకు మారుతూ వుండే పద్దులపై చెల్లించవలసి వచ్చే మొత్తమును సంవత్సరపు ఆఖరి భాగములో యజమానులు సమీక్షించి, ఒకవేళ ఉద్యోగులకు పొరపాటుగా మినహాయింపు ఇచ్చి వున్నట్లయితే ఆ సంవత్సరపు ఆఖరి నెలలో వారి కిచ్చే జీతాలనుండి పూర్తి డిపాజిట్ మొత్తాన్ని వసూలు చేయవలసి వుంటుంది.

యజమాని తన క్రింద పనిచేసే ఉద్యోగులలో ప్రతి ఒక్కరి పేర డిపాజిట్ ఆఫీసులలో నిర్బంధ డిపాజిట్ ఎకౌంట్లను తెరవవచ్చును. ఇందుకుగాను వారి తరపున యజమాని ఒకే ఒక దరఖాస్తు చేయవలసి వుంటుంది. అయితే ఉద్యోగులకు తమ ఎకౌంట్లను తెరిచిన తరవాతకాని, ముందుగాని తమ దరఖాస్తులను పంపడానికి స్వాతంత్ర్యం వుంటుంది.

ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండు చట్టం, 1952 ప్రకారం మినహాయింపబడిన ఫ్యాక్టరీలు, సంస్థలు తాము ఇష్టపడినట్లయితే, తమ ఉద్యోగుల నిర్బంధ డిపాజిట్ ఎకౌంట్లను విడివిడిగా నడిపే బాధ్యతను వహించవచ్చును; అయితే ఆ విధముగా ప్రతి నెలా వారి జీతాలనుండి తగ్గించిన మొత్తాలను ఒకటిగా చేర్చి తమ ఫ్యాక్టరీ లేక సంస్థ పేరున హెడ్ పోస్టాఫీసులో కాని, ప్రభుత్వ ట్రెజరీ వ్యాపారాన్ని నిర్వహించే రిజర్వు బ్యాంకి లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలు లేక వాటి సబ్సిడియరీ బ్యాంకులలో కాని ఒకే ఒక ఎకౌంటును తెరవాలి.

మినహాయింపబడిన ఫ్యాక్టరీలు, సంస్థలు పబ్లిక్ రంగానికి చెందిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంస్థలు, స్థానిక సంస్థలు ఇష్టపడినట్లయితే విడివిడిగా తమ ఉద్యోగుల ఎకౌంట్లను నడిపే బాధ్యత వహించవచ్చును; ఆ విధముగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలు కూడా తమ క్రింద ఒకే స్థలములో 1000 మందికి పైగా ఉద్యోగులు పని చేస్తున్నట్లయితే, పై విధముగానే తాము ఇష్టపడినట్లయితే, తమ ఉద్యోగుల ఎకౌంట్లను నడిపే బాధ్యత వహించవచ్చును.

ఈ పథకానికి క్రమ క్రమ క్రిందిలో చేయబడిన సవరణలు ఇప్పుడు అమ్పులో వున్నాయి, త్వరలోనే ఇ అన్ని డిపాజిట్ ఆఫీసులలోనూ ఉచితముగా లభింపగలవు

భారత ప్రభుత్వము
ఆర్థిక మంత్రిత్వశాఖ

DA 63 / 173

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., VIJAYAWADA-8.
Editor Narla Venkateswararao.